


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 267 పేజీలు : 10+4 వెల : 6.50




## 2026లో ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ సిద్ధం

-ప్రధాని మోడీ

7లో




## కాసాని బిఆర్ఎస్‌లోకి?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్26:** తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో టిడిపి పోటి చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. 119 స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల జాబితాను కూడా ఆయన సిద్ధం చేసుకున్నారు. అయితే ఆయనకు గురువారం పార్టీ అధిష్ఠానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రావచ్చని భావించారు. సాయంత్రం వరకు కూడా ఆయనకు గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతో ఆయన బిఆర్ఎస్ వైపు ≫2

## పార్టీ మారే ప్రసక్తే లేదు

-డికె అరుణ



**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో మీడియాలో పలు రకాల వార్తలు వస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఒకన ప్రకటన విడుదల చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని, కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైండ్‌గేమ్ ఆడుతున్నారన్నారు. బిజెపి జాతీయ ≫2

## వైఎస్ఆర్‌టిపికి 'బైనాక్యులర్'

### గుర్తును కేటాయించిన ఇసి



**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తును కేటాయించింది. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు సంబందించి బైనాక్యులర్ గుర్తును కేటాయించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. కాగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేస్తుంది. ఈ మేరకు ≫2

# నవంబర్ 30న దుమ్ము లేవాలె

### ప్రజలదే అంతిమ తీర్పు

కాంగ్రెస్ వస్తే 'ధరణి' తీసేస్తారు

మేం ఓట్ల కోసం అబద్ధాలు చెప్పం

కెసిఆర్ దమ్ము మొత్తం దేశానికి తెలుసు

అచ్చంపేట, వనపర్తి ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్



అచ్చంపేట ప్రజా ఆశీర్వాద సభలో గురువారం ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** నవంబర్ 30న దుమ్ము లేవాలని కేసీఆర్ దమ్మేందో మరోసారి చూపించాలని, ఎన్నికల్లో అంతిమ తీర్పు ప్రజలదే నాయకుడు కాదు ప్రజలే గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, వనపర్తి ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి గెలిపిస్తే రాష్ట్రం సుభిక్షంగా మారడంతో పాటు ప్రజలు అభివృద్ధి చెందుతారని, ప్రజా తీర్పుతో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడిస్తే విరామం తీసుకుంటామని కానీ నష్టపోయేది ముమ్మాటికి ప్రజలేనని పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట మున్సిపల్‌లో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కంటే ముందు పాలమూరు జిల్లాకు వలస జిల్లా అని పేరు ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముంబాయి ≫2

## శివన్నగూడెం ప్రాజెక్టుకు నీళ్లు తెస్తాం

మునుగోడులో సిఎం కెసిఆర్

7లో

## తేలీ తేలని రెండో జాబితా

### కాంగ్రెస్ కేంద్ర కమిటీ నేడు మళ్లీ భేటీ

**హైదరాబాద్, అక్టోబర్ 26,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు రెండవ జాబితా కూర్పు కష్టతరంగా మారింది. ఢిల్లీలో సమావేశాలు చర్చోపచర్చలు సాగుతున్నాయి. బిసి నినాదం, ముస్లిం అత్యధికంగా తెలంగాణ బయట సీట్లు డిమాండ్ చేయడం కాంగ్రెస్ జాబితా తయారీకి ప్రతిబంధకంగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కొరకరాని కొయ్యగా మారింది. వామపక్షాలను, ఇతరపార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వలస పక్షులను సముదాయించడం కాంగ్రెస్ అదిష్ఠానంకు కూడా సాధ్యం కావడంలేదు. నిజామాబాద్‌లో ముస్లిం అభ్యర్థిని నిలపడానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుజ్జగించేందుకు ఢిల్లీకి అదిష్ఠానం పిలిచింది. తెలంగాణ వ్యాప్తంగా ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్న 20కి పైగా నియోజకవర్గాల్లో నిర్ణయం తీసుకోవడానికి తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆరుగంటల పాటు సమావేశమై ఏమీ తేల్చలేక పోయారు. గురువారం జరుగల్సిన సిఈసి సమావేశం శుక్రవారం వాయిదా వేశారు. స్క్రీనింగ్ కమిటీ అందించిన జాబితా సిఈసి పలుమార్లు సమావేశమై ఖమ్మంలో వామపక్షాలతో సర్దుబాటుకు స్థానిక ≫7

# రైతు బంధు ఆపాలని కాంగ్రెస్ కుట్ర

అదికొత్త పథకం కాదు.. ఆరేళ్లుగా నడుస్తోంది..

రైతుల వద్దకు వస్తే ఖబడ్దార్: మంత్రి హరీష్



గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్ 26:** తెలంగాణ రైతులకు రైతుబంధు సకాలంలో దక్కొద్దని కాంగ్రెస్‌పార్టీ కుట్రచేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతివానా కాలం, యాసంగి ముందు రైతుబంధు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. ఆసరా, కెసిఆర్ కిట్, కళ్యాణలక్ష్మీ, సిఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం వంటి పథకాలను ఆపమని కాంగ్రెస్ నేతలు చెప్పేలా ఉన్నారని ఆరోపించారు. ఇంతకటే బాగా చేస్తామని చెప్పాలి కానీ రైతుల వద్దకు వస్తే ఖబడ్దార్... రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నా... రైతులు మీ డిపాజిట్లు గల్లంతు చేస్తారని హెచ్చరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీలో పార్టీ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కలిసి యాసంగి రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేశారని, రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత వ్యతిరేకత ఉందనేది ఈ ఫిర్యాదుతో తెలుస్తుందన్నారు. రైతుబంధు కొత్త పథకం కానే కాదని, గత ఆరు సంవత్సరాలుగా నడుస్తోందన్నారు. ఇప్పటి వరకు 11 సార్లు ≫2

## హైదరాబాద్ కుట్ర కేసులో మరో నిందితుడికి శిక్ష

### ఖరారు చేసిన ఢిల్లీ హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌తో పాటు మరికొన్ని నగరాల్లో బాంబు పేలుళ్ల కేసులో మరో నిందితుడు సయ్యద్ మక్బూల్ కు ఢిల్లీ ఎన్ఐఏ కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు గురువారం తీర్పు వెలువరించింది. మరో ఆరుగురు నిందితులపై కోర్టులో ట్రయల్ నడుస్తున్నట్లు కోర్టు తెలిపింది. 2012 లో భారత్‌లో పేలుళ్లకు పాకిస్తాన్ నుంచి మందుగుండు సామగ్రి తరలించేందుకు సయ్యద్ మక్బూల్ కుట్ర పన్నిన కేసుకు సంబంధించి ఎన్ఐఏ కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించి 11 మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత జూలై నెలలో ఈ కేసులో నలుగురు నిందితులు దినేష్ అన్సారీ, అఫ్తాబ్ ఆలం, ఇమ్రాన్ ≫2






# కామారెడ్డి నుంచి పోటీకి రెడీ

కాంగ్రెస్‌ను బూచిగా చూపి చెల్లింపులు ఆపాలనుకొంటున్న ప్రభుత్వం

రిటైర్డు అధికారులతో కెసిఆర్ ప్రైవేటు సైన్యం

బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం చెడ్డిగ్యాంగ్

పూర్తిస్థాయి మెజార్టీతో కాంగ్రెస్‌కు అధికారం

మీడియాతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, అక్టోబర్ 26,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అదిష్ఠానం ఆదేశిస్తే కామారెడ్డి నుంచి పోటీకి సిద్ధమేనని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తానైనా, సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క అయినా పార్టీ ఆదేశిస్తే కెసిఆర్‌పై పోటీ చేస్తామని అన్నారు. ఢిల్లీలో గురువారం ఏఐసిసి కార్యాలయంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్కతో కలిసి మీడియాతో రేవంత్ మాట్లాడారు. "కెసిఆర్ కేటిఆర్‌ను చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నాం కొడంగల్ నుంచి పోటీ చేయాలని కెసిఆర్‌ను ఆహ్వానించా కొండగల్‌కు పోటీకి కెసిఆర్ రాకపోతే కామారెడ్డికి పోటీకి నేను సిద్ధం" అని ఆయన సవాల్ చేశారు. ఉమ్మడి ఏపిలో ప్రజలు ఎప్పుడు హంగ్‌కు అవకాశం ఇవ్వలేదని తెలంగాణలోనూ హంగ్ ఎప్పుడు రాలేదన్నారు. రెండింట మూడోవంతు మెజార్జీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బిసిబంధు, గృహలక్ష్మీ, రైతుబంధు వంటి సంక్షేమ పథకాల చెల్లింపులు నవంబర్ 2లోగా విడుదల చేయాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిర్దిష్టమైన డిమాండ్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకవేళ కెసిఆర్ చెల్లింపులు వాయిదావేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని హామి ఇచ్చారు. ఇప్పుడు తీసుకుంటే రూ.10 వేల రైతుబంధు వస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఏడాది ఎకరంకు 15వేల రూపాయల చొప్పున చెల్లిస్తామని తెలిపారు. సామాజిక భద్రత కోసం ఇచ్చే పెన్షన్ 4వేల రూపాయలు ఇస్తామని హామి ఇచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నగదు బదిలీని పూర్తి చేయాలని ఈసికి చెప్పామని ఐతే సంక్షేమపథకాలు ఆపివేయాలని ఫిర్యాదు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్‌పార్టీని బూచిగా చూపి చెల్లింపులు ఆపివేయాలని కెసిఆర్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్‌ను ఓటమి నుంచి ఎవరు ఆపలేరని మళ్ళీ కెసిఆర్ మాయలో పడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని రేవంత్‌జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తల్లా పని చేసే అధికారులను బదిలీ చేయాలని ఈసికి ఫిర్యాదు చేసినట్ల రేవంత్ ≫2

## డిజిటల్ చెల్లింపులపై ఇసి నజర్

బ్యాంకుల నుండి రోజువారీ లావాదేవీల సేకరణ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో డబ్బు పంపిణీకి బ్రేక్




**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అక్రమ డబ్బును కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని రకాల మార్గాలపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా బ్యాంకు డిజిటల్ పేమెంట్లపై దృష్టిసారించింది. నెట్ ≫2



గురువారం షిర్డీలో సాయిబాబాను దర్శించి ప్రత్యేక పూజలు చేసిన ప్రధాని మోడీ

# షిర్డీ ఆలయంలో ప్రధాని మోడీ

## మహారాష్ట్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ముంబయి, అక్టోబర్ 26:** ప్రధాని నరేంద్రమోడీ గురువారం మహారాష్ట్రలో పర్యటించారు. ప్రసిద్ధ శిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దర్శన్ క్యూ కాంప్లెక్స్‌ను ఆరంభించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు. ఈ సందర్భంగా అహ్మద్‌నగర్ జిల్లాలోని నిల్వండే డ్యామ్‌కు జల పూజచేశారు. ఈ తర్వాత డ్యామ్ ఎడమకాలువను ప్రారంభించారు. 85 కి.మీ. మేర పొడవైన ఈ కాలువ వల్ల 182 గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి యోజనను ఆవిష్కరించారు. ఈ పథకం వల్ల మహారాష్ట్రలో 86 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వైద్య, రవాణా, ఇంధనం, ఇలా పలు రంగాలకు సంబంధించి రూ.7,500 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కేటాయింపులు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. మహారాష్ట్ర పర్యటన అనంతరం మోడీగోవా వెళతారు. అక్కడ 37వ జాతీయ క్రీడల్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని గోవా ప్రభుత్వం వెల్లడించింది. గోవా మొదటిసారి జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రీడలు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు జరగనున్నాయి.

# దుమ్ము లేవాలె

≫ నగరాల్లో వలస వెళ్లి బతుకుతున్న పాలమూరు బిడ్డలు మళ్లీ పుట్టిన గడ్డకు తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో విద్యుత్, సాగు, తాగునీరు లేక అల్లాడేవారని, పాలమూరు ప్రజలు కడుపు నింపుకోవడానికి అవస్థలు పడుతుండటంతో అంబలి, గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల ఆకలి తీర్చేవారని గుర్తుచేశారు. వ్యవసాయ పనులకు రాత్రి పూట 3గంటలు మాత్రమే సరఫరా చేయడంతో పంటలు చేతికి రాక ముందే ఎండిపోయి రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడేవారన్నారు. కర్ణాటకలో ఎన్నికలకు ముందు అమలుకు నోచుకోని హామీలు గుప్పించారని, విద్యుత్ సరఫరా చేయకపోవడంతో నేడు రైతులు ఆందోళనకు దిగుతున్నారని చెప్పారు. తెలంగాణలో ఏం ఉద్ధరిస్తారని, రాష్ట్రాన్ని మరింత భ్రష్టు పాలు చేసేందుకే కాంగ్రెస్ నాయకులు పూనుకున్నారని పేర్కొన్నారు. భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం మార్గదర్శకంగా మారిందని, ఆదిలాబాద్, గోండు గూడాలలో కూడా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించి ప్రజల దాహార్తిని తీర్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. అచ్చంపేట గడ్డపై మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని, గువ్వల బాలరాజ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తారని, ప్రజల ఆశీర్వాదం గువ్వల బాలరాజుకు ఉందని సూచించారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు పన్ని 192 కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలను ఆగం పట్టించేందుకు వాగ్దానాలు చేస్తున్నారు తప్పా రాష్ట్ర అభివృద్ధికి కాదని గుర్తు చేశారు.

**కేసీఆర్ దమ్మేందో దేశం మొత్తం చూసింది..**

కేసీఆర్..కొడంగల్ రా అని ఒకడు, గాంధీ బొమ్మ కాడికి రా అని ఇంకొకడు దమ్ము ఏందో చూసుకుందాం అంటూ సవాళ్లు విసురుతున్నారని కేసీఆర్ దమ్ము ఏందో దేశం మొత్తం చూసిందని సీఎం కేసీఆర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వనపర్తి అభ్యర్థి నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 119 నియోజకవర్గాలకుగానూ ప్రతి నియోజకవర్గంలో ఓ కేసీఆర్ ఉన్నాడని చెప్పారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. 50ఏండ్లు తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, నీళ్లు, నిధులు, నియామకాలకు నోచుకోలేదన్నారు. మలిదశ ఉద్యమంలోనూ 2004 తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి 2014వరకు పదేండ్ల పాటు నానా ఇబ్బందులకు గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. గతంలో పక్షులు తిరిగినట్లుగా తిరిగామన్నారు. రాష్ట్రమంతా పర్యటించి కళాకారులు పాటలు పాడి తెలంగాణ ఉద్యమానికి ఊతం అందించారన్నారు. సాయిచంద్ లాంటి కళాకారుడు ఇవాలా మన మధ్య లేడని ఆవేదన వ్యక్తం చేశారు. గోరటి వెంకన్న లాంటి కళాకారులు ఎన్నో పాటలు రాశారని, తాను చాపు నోట్లో తల పెట్టి ఆమరణ నిరాహారదీక్షకు కూర్చొని పోరాటం చేశానని ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ సాధించుకున్నామన్నారు.

**వరికంటెల వనపర్తి నేడు..**

ఎవ్వరు లేనినాడు నిరంజన్‌రెడ్డి తన వెంట ఉద్యమంలో నడిచాడని గుర్తుచేశారు. గంజికేంద్రాలు అంబలి కేంద్రాలు పెట్టిననాడు ఈ కాంగ్రెస్ ఎక్కడ ఉన్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. వలసల వనపర్తిని వరికంటెల వనపర్తిగా మార్చిన మొనగాడు ఎవరు..ప్రజలే ఆలోచించాలన్నారు. నేడు తెలంగాణ ఒక పూల పొదరిల్లుగా మారిందన్నారు. ఇవాలా ఉత్తగిణ మాట్లాడే చిల్లరగాళ్లు ఎవరో గుర్తించాలన్నారు. ప్రతి నీళ్ల చుక్క కోసం తండ్లడిన నేత నిరంజన్‌రెడ్డి అని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టును కేసులు వేసి ఏ విధంగా ఆపారో ప్రజలందరికీ తెలుసన్నారు. 50ఏండ్లకు పైగా పాలించి ఒక్కడన్నా ఒక్క మెడికల్ కళాశాల తెచ్చిండా చెప్పాలన్నారు. ఓట్ల కోసం అబద్ధాలు చెప్పేవని, విడుతల వారిగా పెన్షన్ రూ.5వేలకు పెంచుతామన్నారు. కరెంట్ బిల్లులు కట్టలేదని రైతుల దర్వాజలు పీక్కుపోయారు కాని ఎన్నడైనా రైతులకు ఉల్టా ఒక్క రూపాయి అయినా కాంగ్రెస్ ఇచ్చిందా చెప్పాలన్నారు. రైతుబంధు పుట్టించిందే కేసీఆర్ అన్నారు.. " నేను కాపోళ్లే..నాకూ వ్యవసాయం ఉందని, నిరంజన్‌రెడ్డి లా పొలం కాడికి పోతా " అంటూ వివరించారు. లక్ష కోట్ల రూపాయల భారం ప్రభుత్వమే భరించి నేడు 24గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతుల భూములకు రక్షణ ఉండేలా వర్దులు తీసుకున్నామని, కానీ నేడు ధరణిని తీసేస్తా అని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మాట్లాడుతున్నారని రైతుబంధు కావాలో రాబందులు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రెండెండ్లు కష్టపడి ధరణి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, ధరణిని ఎత్తివేస్తే పాత పద్ధతి అమలులోకి వస్తుందని, దాంతో కాంగ్రెస్ పార్టీ పైరవీ పార్టీగా మారి రైతన్నల నోట్లో మట్టి కొట్టేందుకు చూస్తున్నారని తస్మాత్ జాగ్రత్త అని పేర్కొన్నారు. దళితులను బాగు చేయాలని ఆలోచన కాంగ్రెస్ పార్టీ ఏనాడు చేయలేదన్నారు. దళితబంధు పెట్టి రూ.10లక్షలు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. మోడి ప్రభుత్వం మొద్దు ప్రభుత్వమని కేంద్రానికి చాలా సార్లు లేఖ రాశాని కానీ వాల్మీకుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరంగా పోరాటం చేస్తుందన్నారు.

# కామారెడ్డి నుంచి పోటీకి రెడీ

≫ వెల్లడించారు. స్టీఫెన్ రవీంద్ర, అంజనీకుమార్‌లను బదిలీ చేయాలని స్పష్టంగా చెప్పాం. కీలకమైన శాఖల్లో ఐఏఎస్‌లు ఏడు నుంచి 8సంవత్సరాలుగా పనిచేస్తున్నారని జయేష్‌రంజన్, అర్వింద్‌కుమార్, సోమేష్‌కుమార్,శీలకశాఖలు నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు ఎన్నికల నిధులు ఇవ్వాలని వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిటైర్డు అధికారులతో ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని రిజాకార్లలా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రిటైర్డు అధికారులను వెంటనే తక్షణం తీసివేయాలని కోరారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లరు కుంగిపోయిన అంశంలో కుట్రకోణాన్ని తెరపైకి తెచ్చి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.మావోయిస్టులు సంఘ విద్రోహశక్తులు చేశారని ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే అది కుంగిపోయిందని ఆయన ఆరోపించారు. గాల్లో మేడలా మేడిగడ్డ ప్రాజెక్టు కట్టారని సాయిల్ టెస్టు సరిగా చేయలేదని బొగ్గు నిక్షేపాలు ఏరియాలో జాగ్రత్తలు ముందు చూపు లేకుండా కట్టారని అన్నారు.ఈఎన్‌సి మురళీధర్‌రావు 12 ఏళ్లక్రితం రిటైర్డు అయ్యారని కెసిఆర్‌కు మురళీధర్‌రావుకు ఉన్న సంబంధమేమిటని ప్రశ్నించారు. ఇంత ప్రమాదం జరిగినా ఎల్ అండ్ టీని ఎందుకు బ్లాక్ లిస్టులో చేర్చలేదని నిలదీశారు. ఇసుక కొట్టుకుపోతే డ్యామ్ కుంగితే ఇక అది ఎంత నాణ్యత లోపమో అర్థం అవుతుంది. కేంద్రప్రభుత్వ డ్యామ్‌సేఫ్టీ అధికారులు వచ్చి నివేదిక తయారుచేశారని ఎందుకు అది బయటపెట్టడంలేదని ఆయన ప్రశ్నించారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిపుణులబృందంతో విచారణ జరిపితేనే అసలు విషయం బయటకు వస్తుందని ఆయన అన్నారు. కెటిఆర్,హరీశ్‌రావు బిల్లారంగాల్లా వంటివారని కెసిఆర్ చార్లెస్ శోభరాజ్ వంటివారని అన్నారు. వాళ్ళు ఏం చేశారో చెప్పకుండా ఎదుటివారిపై దాడిచేస్తున్నారు. ఈడీ, ఐటీ,సిబిఐ బిజెపికి ఫ్రంటల్ ఆర్గనైజేషన్లని ఆరోపించారు. కెసిఆర్ మహబూబ్‌నగర్‌ను అభివృద్ధిపరిస్తే కొడంగల్ నుంచి పోటీ చేయాలని ఆయన సవాల్ విసిరారు. కెసిఆర్ కొండగల్‌కు రాకపోతే కామారెడ్డిలో పోటీచేయడానికి సిద్ధం అని అన్నారు.కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే నేను కామారెడ్డిలో కెసిఆర్‌పై ,భట్టీ విక్రమార్క సిరిసిల్లలో పోటీ చేసి చిత్తుచిత్తుగా ఓడించేందుకు మేమూసిద్ధంగా ఉన్నామని చెప్పారు. బిఆర్ఎస్ బిజెపి ఎంఐం మూడు పార్టీలు చెడ్డీగ్యాంగులు అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి కలిసి పోటీ చేస్తాయి. వారి మధ్య సీట్ల పంపకం కూడా జరిగింది. కాంగ్రెస్ వీడిన నేతలు బిజెపి సిద్ధాంతాలు నమ్మిపోలేదని కేంద్రంలో ఉన్న అధికార పార్టీ కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటుందని అని నమ్మి బిజెపిలోకి వెళ్ళారని అన్నారు. అది అక్కడ సాధ్యం కాలేదు వెనక్కి వస్తున్నారు. రాజ్‌గోపాల్‌రెడ్డి, డికె అరుణ, విజయశాంతి, వివేక్‌వెంకటస్వామి సిద్ధాంతాలు నమ్మి బిజెపిలోకి చేరలేదని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ చేరుకున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్26:** కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా గురువారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. రాత్రికి నేషనల్ పోలీస్ అకాడమీలో అమిత్‌షా బస చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు 75వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు సూర్యాపేటకు అమిత్‌షా బయలుదేరనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సూర్యపేట బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 5-45 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి అమిత్‌షా పయనం అవుతారు.



'జనతా దర్శన్' కార్యక్రమంలో భాగంగా గురువారం గోరఖ్‌పూర్‌లో ప్రజల సమస్యలు వింటున్న యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

# రైతు బంధు ఆపాలని కాంగ్రెస్ కుట్ర

≫ 11 విడతలుగా రూ.75వేల కోట్లు నేరుగా రైతులకు బదిలీ చేశామన్నారు. నాకు తెలిసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున నగదు బదిలీ చేయలేదని, పథకాల సృష్టికర్త కెసిఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు నీటి తీరువా,కరెంట్ బిల్లులు,రైతు చేత పన్నులు కట్టించుకున్నాయని హరీశ్‌రావు తెలిపారు. కానీ రైతులకు తిరిగి డబ్బులిచ్చిన ఒకే ఒక్క నాయకుడు కెసిఆర్. ఈ దేశానికి దశ దిశ చూపించారని, రైతుబంధును కేంద్రం కాపీ కొట్టి పిఎం కిసాన్ సమ్మాన్ నిధి అనే పథకం తెచ్చిందని, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ తరహాలో రైతు అనుకూల పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. తలకిందులు తపస్సులు చేసినా కాంగ్రెస్ పార్టీకి పెన్షన్‌దారులు ఓటు వేయరని, 69లక్షల మంది రైతులకు నగదు బదిలీ కింద రైతుబంధు పథకం అమలవుతుందని, ఈ 69లక్షల మంది రైతులు బిఆర్ఎస్‌కు ఓటేస్తారని, కక్షపూరితంగా కుట్రతో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెడుతారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చి మాట తప్పేటోళ్లం కాదు మేం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా రైతుబంధును కెసిఆర్ ప్రారంభించారని, ప్రజలకు ఏం కావాలో ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 2017-18లో రైతుబంధు ప్రారంభించి 11 సార్లు రైతుబంధు ఇచ్చామని, 12వ విడత రైతుబంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఎలా లేఖ ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వారి హయంలో రైతులకు కరెంట్ సరిగా ఇవ్వలేదని, 2009 ఎన్నికల మేనిఫెస్టోలో పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి 3 గంటలు కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్‌రెడ్డి టిడిపి ఎమ్మెల్యేగా ఉండి... మా నాన్న చనిపోతే బాయికాడ స్నానం చేద్దామంటే కరెంట్ లేదని, చూసి చూసి నెత్తిమీద నీళ్లు చల్లుకోని పోయిన అని అసెంబ్లీ సాక్షిగా చెప్పాడని గుర్తు చేశారు. ఈ రోజు మాట మార్చారని, ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని, ఇప్పుడు దేవత అంటున్నాడని రేవంత్‌పై నిప్పులు చెరిగారు. కర్ణాటక నుంచి రైతులు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని... మమ్మల్ని ఆగం చేసింది అని సరిహద్దుల్లో ఉన్న నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. కర్ణాటక రైతులు పురుగుల మందు తాగుతున్నారని, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని, మొసలిని సబ్ స్టేషన్‌లో వదిలి నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## హైదరాబాద్ కుట్ర కేసులో మరో నిందితుడికి శిక్ష

≫ ఖాన్, ఒబేద్ ఉర్ రహ్మాన్‌లకు పదేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. సయ్యద్ మక్బుల్‌కు జైలు శిక్ష పడడంతో జైలు శిక్ష పడిన వారి సంఖ్య 5 కి చేరింది. మరో 6 మంది యాసీన్ భత్కల్, అసదుల్లా అక్తర్, జియా ఉర్ రహమాన్, తెహసీన్ అక్తర్, హైదర్ అలీపై ట్రయల్ నడుస్తోంది. ఈ కుట్ర కేసును తెలంగాణ పోలీసులే మొదటిసారి కుట్ర కోణాన్ని భగ్నం చేశారు.

# డిజిటల్ చెల్లింపులపై ఇసి నజర్

≫ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమెంట్‌పై పక్కాగా నిఘా పెట్టింది. అలాగే వ్యక్తిగత ఖాతాలతో అన్ని రాజకీయ పార్టీల ఖాతాలపై నజర్ పెట్టింది. బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల సంఘం అనుమానిత ఖాతాలపై కన్నేసి పెట్టింది. అనుమానిత ఖాతాలతో పాటు, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌ను వాడుతూ డబ్బుల పంపిణీకి బ్రేక్ వేస్తోంది. ఒక వైపు రెగ్యులర్ చెకప్‌లతో వందల కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకుంటూనే మరో వైపు డిజిటల్ లావాదేవీలను మానిటరింగ్ చేస్తోంది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ సహకారాన్ని తీసుకుంటోంది. ఇదే సమయంలో ఆయా బ్యాంకులతో ఎన్నికల స:గం వరుస భేటీలు నిర్వహిస్తోంది. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల జాబితాను సేకరిస్తోంది. ఈ జాబితాలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారితో పాటు, ఎన్నికల సంఘానికి ఇప్పటికే బ్యాంకులను ఆదేశించింది. మరోపక్క ఒకే ఖాతానుండి అత్యధిక లావాదేవీలపై ఎన్నికలక సంఘం ఓ కన్నేసి పెట్టింది. గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటితో ఓటర్లకు డబ్బులు పంపుతున్న విషయమై సీరియస్‌గా దృష్టి సారించింది. ఫోకస్ చేసిన ప్రతీ బ్యాంకులో రోజువారీ విత్ డ్రాలద్వారా జరిగిన లవాదేవీలు, ఆన్‌లైన్ లావాదేవీలు, నెట్ బ్యాకింగ్ లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ఒక వ్యవస్థను సైతంఏర్పాటు చేసింది. అంతేకాకుండా మెయిన్ బ్రాంచ్ నుండి బ్యాంకులకు రోజూ వెళుతున్న డబ్బు వివరాలను కూడా పర్యవేక్షిస్తోంది. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థలలావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు.గూగుల్ పే,ఫోన్‌పే,పేటీఎంలాంటి డిజిటల్ చెల్లింపులపై నేషనల పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిఘా పెట్టింది.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2023, శుక్రవారం
శ్రీశోభకృతనామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
చతుర్దశి తె.4.17, ఉత్తరాభాద్ర ఉ.9.24,
దు.ఉ.8.22-9.09,
2) మ.12.14-1.00
శుభసమయం ఉ.6.30-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**మిథునం :** వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. శ్రమకు తగిన ఫలితం.

**కన్య :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం :** నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం :** కొత్త విషయాలు తెలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వాహనసౌఖ్యం.

**మీనం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఫైనాన్స్ స్కీములకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మారే ప్రసక్తే లేదు

≫ నాయకత్వం తనను గుర్తించి జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందన్నారు. మోడి నాయకత్వంలో పనిచేయడానికి అదృష్టం ఉండాలని డికె అరుణ అన్నారు. కనీస తన స్పందన తీసుకోకుండా కథనాలు రాయడం సరైంది కాదన్నారు. తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయించాల్సిన హక్కు మీడియాకు ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో తన చేరికపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దుష్ప్రచారం చేసిన మీడియా సంస్థలపై పరువు నష్టం దావా వేస్తానని డికె అరుణ తెలిపారు.

## వైఎస్ఆర్‌టిపికి 'బైనాక్యులర్'

≫ అభ్యర్థుల నుంచి దరఖా స్తులను స్వీకరిస్తున్నారు. దాదాపుగా 400లకుపైగా దరఖాస్తులు వచ్చాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. ఈ సారి వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుంది. కాంగ్రెస్‌లో విలీనానికి సంబంధించిన చర్చలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడంతో ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు షర్మిల ప్రకటిచింది.

## కాసాని బిఆర్ఎస్‌లోకి?

≫ చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ బీ మోహన్‌రెడ్డి ఇదిలా ఉండగా పిఆర్‌టీయు నేత, మాజీ ఎమ్మెల్సీ బి. మోహన్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరిపోయారు. ప్రగతి భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు. ఆయన బిఆర్ఎస్‌లో చేరే ముందు బిజెపికి రాజీనామా చేశారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:26/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 374685
2nd Prize Rs.7000/- 61181
3rd Prize Rs.3500/-
01813 23454 32571 37608 42728
46839 50791 62789 69558 80713
4th Prize Rs.200/-
0595 1308 4016 4958 5212 7553 7936
9222 9679 9935
5th Prize Rs.100/-
0280 0606 1323 2330 5295 6386 6680
8350 9577 9930
6th Prize Rs.50/-
0252 2053 3657 4642 5982 7519 8960
0537 2161 3783 4680 6006 7687 8984
0647 2162 3873 4739 6031 7865 9162
0654 2227 3973 5065 6043 7871 9261
0758 2260 3987 5125 6447 7884 9513
0775 2314 4162 5139 6509 8237 9515
0949 2489 4174 5154 6671 8289 9584
1161 2526 4214 5164 6691 8322 9594
1396 2575 4230 5234 6918 8358 9731
1665 2609 4254 5457 7016 8444 9791
1745 2823 4281 5500 7118 8480
1775 3172 4298 5588 7147 8537
1814 3291 4311 5854 7180 8591
1829 3292 4480 5890 7221 8593
1972 3380 4621 5973 7430 8736

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 223341
2nd Prize Rs.7000/- 57037
3rd Prize Rs.3500/-
01232 29335 29349 43717 45564
59325 76562 86503 91029 98429
4th Prize Rs.200/-
2041 2363 2494 3834 5685 7666 7879
8874 8916 9188
5th Prize Rs.100/-
1332 2056 2132 3046 4896 5150 6204
7203 7850 9250
6th Prize Rs.50/-
0056 0939 2224 3800 5451 6799 8599
0081 1003 2298 3887 5531 7127 8790
0143 1071 2374 3969 5556 7199 8840
0180 1107 2448 4238 5677 7316 9184
0205 1158 2648 4305 5703 7381 9303
0251 1195 2667 4347 5756 7708 9388
0393 1292 2676 4355 5769 7733 9607
0423 1350 2851 4455 5940 8020 9640
0542 1445 2882 4480 6053 8105 9717
0602 1485 2886 4941 6126 8337 9914
0618 1505 3093 5015 6135 8389
0620 1754 3171 5163 6146 8449
0648 1774 3506 5196 6383 8456
0800 1953 3668 5211 6423 8493
0847 2219 3786 5270 6609 8568

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:26/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 938970
2nd Prize Rs.7000/- 63321
3rd Prize Rs.3500/-
13659 26234 31151 36064 41136
65377 69602 69962 72679 76947
4th Prize Rs.200/-
1695 3686 4751 5637 5936 6403 8075
8091 9738 9750
5th Prize Rs.100/-
3316 4139 4598 5332 5551 6446 6741
9609 9643 9647
6th Prize Rs.50/-
0396 1817 3493 4415 5692 7356 8728
0478 1942 3529 4421 5849 7398 8864
0530 1949 3583 4422 5867 7400 8876
0652 2010 3669 4471 5959 7437 8943
0713 2510 3730 4586 6143 7588 8982
0724 2620 3821 4800 6411 7983 9059
0872 2677 3841 5053 6439 8005 9065
0898 2686 4030 5154 6518 8029 9132
0937 2940 4163 5168 6542 8196 9417
0957 3011 4183 5224 6833 8214 9799
1125 3099 4203 5324 6919 8344
1134 3116 4310 5342 7035 8353
1172 3134 4325 5441 7128 8399
1340 3244 4331 5514 7286 8472
1605 3399 4414 5684 7307 8707

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 656594
2nd Prize Rs.7000/- 25204
3rd Prize Rs.3500/-
19586 37774 39140 55809 63129
70341 75914 76713 82892 86758
4th Prize Rs.200/-
1285 2162 2691 3716 5455 6413 7820
8125 8363 9959
5th Prize Rs.100/-
1645 2157 2198 2341 4983 6046 7146
8449 9545 9711
6th Prize Rs.50/-
0042 1273 2993 4130 5785 7001 8945
0152 1299 3007 4188 5973 7171 9034
0204 1314 3059 4213 6030 7195 9077
0273 1395 3071 4409 6142 7427 9221
0276 1424 3159 4485 6152 7482 9401
0292 1534 3230 4608 6203 7685 9510
0333 1918 3540 4615 6245 7779 9565
0568 2024 3579 4821 6299 8035 9651
0708 2095 3583 5060 6366 8055 9802
0906 2106 3656 5142 6443 8135 9921
0957 2107 3717 5243 6454 8410
1062 2131 3780 5409 6571 8441
1091 2269 4024 5554 6639 8480
1095 2380 4045 5575 6777 8912
1133 2619 4095 5678 6958 8923

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134402
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
03624 07547 08564 41718 53372
61132 68640 72459 97067 99454
4th Prize Rs.200/-
0069 0404 1714 1809 2693 6292 6964
7705 7889 9604
5th Prize Rs.100/-
0953 2825 3959 4994 5693 5703 6053
8008 8525 9249
6th Prize Rs.50/-
0144 1612 3192 4749 6327 7851 9155
0178 1676 3199 4797 6542 7939 9291
0432 1979 3477 4888 6653 8033 9357
0464 2047 3535 5129 6658 8063 9429
0544 2208 3578 5182 6688 8226 9539
0634 2294 3670 5184 6954 8260 9602
0877 2366 3690 5263 7070 8324 9753
0977 2501 3861 5336 7076 8403 9854
0986 2613 3913 5449 7137 8410 9921
1310 2649 4188 5494 7228 8488 9997
1329 2711 4295 5542 7237 8643
1389 2923 4403 5598 7778 8785
1405 2978 4452 5626 7803 8871
1493 3019 4551 5795 7812 8874
1539 3183 4711 6205 7832 8914

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 513858
2nd Prize Rs.7000/- 43042
3rd Prize Rs.3500/-
02233 11441 22931 36627 44231
60431 83901 86471 97557 99805
4th Prize Rs.200/-
0705 2570 3076 3239 3368 3395 4586
5874 7979 9321
5th Prize Rs.100/-
1260 1597 2436 2831 3555 3681 3739
5071 6300 7627
6th Prize Rs.50/-
0128 1511 3633 5073 6277 7482 8474
0224 1567 3678 5091 6342 7768 8719
0305 1658 3924 5178 6423 7811 8936
0309 1880 3948 5200 6435 7834 9003
0619 2272 3973 5272 6453 7874 9149
0662 2438 4063 5385 6577 7893 9253
0840 2622 4313 5428 6668 7982 9337
0866 2775 4353 5611 6759 8097 9424
0981 2843 4401 5618 6869 8116 9541
1087 2857 4429 5706 7214 8118 9854
1094 3205 4584 5777 7232 8313
1099 3266 4616 5856 7246 8356
1175 3299 4728 5890 7288 8382
1243 3464 4901 6079 7289 8385
1296 3465 5033 6270 7301 8444

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 858305
2nd Prize Rs.7000/- 42732
3rd Prize Rs.3500/-
29848 32867 52435 57769 68775
71221 73150 74405 75501 81612
4th Prize Rs.200/-
0765 1045 1111 1521 5336 6629 6813
8122 8207 9585
5th Prize Rs.100/-
0221 0888 3278 4840 6289 6935 7820
7935 8022 8839
6th Prize Rs.50/-
0454 1761 2890 4519 5660 7367 8835
0500 1769 2985 4567 5673 7573 8838
0665 1919 3141 4665 5952 7685 8910
0808 2027 3260 4770 6101 7895 8916
0829 2048 3336 4805 6198 7926 9149
0852 2119 3389 4808 6246 7957 9292
0960 2191 3400 4876 6311 8026 9446
1058 2295 3447 4934 6605 8042 9457
1156 2333 3555 4948 6671 8268 9498
1220 2476 3699 5039 6673 8295 9973
1336 2521 3756 5048 6736 8317
1430 2723 4155 5181 6833 8379
1475 2728 4185 5229 6930 8427
1510 2739 4221 5528 7103 8474
1535 2806 4258 5653 7184 8820

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 965811
2nd Prize Rs.7000/- 71315
3rd Prize Rs.3500/-
07223 16396 20035 24632 45494
45513 53985 77576 82387 90712
4th Prize Rs.200/-
0423 1072 1779 3134 4874 5514 6654
7411 8158 8823
5th Prize Rs.100/-
0273 1584 2108 2587 3646 5657 6791
8199 8595 9613
6th Prize Rs.50/-
0018 1483 3275 4338 6224 7844 9379
0058 1705 3312 4485 6274 7962 9438
0140 1913 3357 4626 6389 8037 9465
0310 1925 3489 4755 6395 8113 9558
0312 2156 3511 4787 6466 8151 9679
0393 2197 3516 4801 6574 8233 9849
0400 2256 3545 4884 7194 8269 9850
0428 2349 3628 5313 7215 8283 9902
0928 2438 3703 5588 7269 8420 9940
0942 2723 3752 5955 7350 8634 9956
1030 2741 3802 5970 7383 9059
1083 2811 4000 5999 7415 9079
1135 3112 4193 6067 7662 9103
1189 3145 4283 6069 7687 9173
1435 3273 4314 6134 7767 9246

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:26/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 164650
2nd Prize Rs.7000/- 45205
3rd Prize Rs.3500/-
09341 14549 20561 30543 59837
65357 65731 65937 76914 93123
4th Prize Rs.200/-
0509 0753 1816 2436 2697 4100 4748
5888 6410 9163
5th Prize Rs.100/-
1773 3333 4273 4668 5534 6206 6907
8110 8221 9929
6th Prize Rs.50/-
0157 1881 3117 4181 5314 6680 7964
0326 1897 3154 4271 5395 6711 8132
0330 1929 3303 4276 5544 6820 8150
0451 2226 3305 4396 5628 6913 8252
0466 2255 3336 4578 5655 6915 8727
0505 2411 3406 4617 5707 7007 8929
0657 2503 3575 4623 5781 7037 9176
0690 2666 3739 4729 5855 7193 9291
0776 2700 3786 4770 5927 7229 9544
0882 2928 3813 4901 6113 7371 9705
1329 2937 3851 4948 6127 7378
1393 2959 3949 4991 6213 7461
1448 2991 3967 5049 6352 7602
1534 3062 4108 5233 6433 7780
1729 3081 4180 5257 6650 7894

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 757672
2nd Prize Rs.7000/- 54126
3rd Prize Rs.3500/-
05319 28063 31704 36237 40071
50192 53757 57863 67754 71227
4th Prize Rs.200/-
0966 1912 2006 5114 6062 6197 7852
9123 9405 9510
5th Prize Rs.100/-
1861 2162 4017 4440 4983 5283 6488
6552 7557 8140
6th Prize Rs.50/-
0309 1619 3308 4922 6039 7379 8542
0338 1644 3413 4934 6151 7459 8582
0396 1775 3432 4987 6320 7467 8808
0451 1883 3452 4998 6345 7526 9111
0476 1884 3480 5082 6401 7563 9124
0537 2091 3656 5111 6564 7666 9137
0559 2105 3696 5128 6708 7890 9139
0758 2169 3736 5232 6917 7913 9204
0895 2202 4031 5287 7013 8010 9289
0943 2534 4086 5315 7061 8025 9735
1038 2675 4115 5335 7072 8155
1166 2810 4425 5655 7102 8187
1425 2924 4504 5756 7152 8314
1445 3072 4546 5886 7204 8327
1485 3187 4618 5892 7375 8489

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:26/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 436525
2nd Prize Rs.7000/- 93352
3rd Prize Rs.3500/-
25248 25366 36236 47314 58161
58894 69191 69872 82248 82520
4th Prize Rs.200/-
2209 3214 4330 5469 5912 6240 6588
6896 8612 9547
5th Prize Rs.100/-
0324 1656 2335 2797 3312 3607 4902
6320 6558 8691
6th Prize Rs.50/-
0006 1692 2875 4500 6845 8031 9240
0019 1822 2991 4709 6931 8132 9402
0189 1940 3118 4856 7116 8315 9416
0247 1983 3121 5002 7198 8374 9421
0271 2092 3134 5008 7350 8519 9490
0403 2185 3227 5224 7437 8608 9562
0690 2232 3473 5329 7483 8652 9607
0724 2374 3636 5611 7557 8794 9654
0873 2378 3660 5656 7597 8811 9674
0969 2444 3723 5742 7679 8917 9921
1068 2601 3763 5950 7800 8918
1143 2614 3884 5952 7802 9104
1144 2675 3924 6034 7890 9108
1229 2758 4041 6143 7960 9120
1279 2805 4202 6254 7967 9152

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 681889
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
13608 24634 35571 46438 57334
68885 79103 81205 92465 92956
4th Prize Rs.200/-
0900 1183 1490 3016 3678 3831 5668
6354 8008 9514
5th Prize Rs.100/-
0115 1186 2425 2643 2739 5279 7106
8288 8939 9325
6th Prize Rs.50/-
0322 1448 2840 4409 5438 7096 8993
0342 1468 2986 4464 5457 7222 9114
0521 1549 3079 4500 5661 7349 9252
0555 1790 3124 4517 5683 7416 9424
0674 1811 3133 4712 5761 7483 9499
0693 1858 3150 4737 5819 7551 9523
0710 1962 3185 4785 6452 7735 9722
0789 2131 3403 4895 6572 7832 9737
0853 2229 3584 5028 6594 8238 9873
0989 2232 3734 5099 6686 8388 9962
1088 2356 3821 5121 6743 8490
1198 2364 3834 5210 6787 8491
1411 2630 3864 5215 6986 8571
1426 2673 4121 5251 6998 8832
1447 2749 4345 5270 7047 8872

# ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు తప్పక గుణపాఠం

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైందని మంత్రి కెటిఆర్ విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్ప దన్నారు. రైతుబంధు నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. ఇంటింటికి మంచినీళ్లు 24గంటల కరెంటు కూడా ఆపేయమంటారా? అందులో కూడా కెసిఆర్ కనిపిస్తారు కదా అన్నారు. అన్నదాత పాలిట నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఇంకోసారి తేలిపోయిందన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కుట్రను తెలంగాణ రైతులు సహించరన్నారు. అన్నదాతల పొట్టకొట్టే కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా, ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసి ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు.

# భైంసాలో ఉన్నామా? పాకిస్థాన్‌లో ఉన్నామా?



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు తదితరులు

## భైంసాలో మజ్లిస్ గూండాలు అరాచకం చేస్తున్నారు

## కాళేశ్వరం పిల్లర్ కుంగిపోతే కుట్ర పేరుతో కేసు పెడతారా?: కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** భైంసాలో మజ్లిస్ గూండాలు అరాచకం చేస్తున్నారని, ఒక్కసారి మనం భైంసాలో ఉన్నామా? పాకిస్థాన్‌లో ఉన్నామా? అని అనుమానం కలుగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భైంసాలో ఉన్న ప్రజలు భయపడుతూ పండగలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గురువారం కిషన్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్యాలయంలో నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు బిజెపిలో చేశారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు మార్పుకోరుకుంటున్నారని అన్నారు. రైతులు, యువకులు, దళితులను మోసం చేసిందన్నారు. కౌలు రైతులను, నిరుదోయగులను సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సిఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు అందిస్తోందని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణాకు ప్రధాని పసుపుబోర్డును ప్రకటించారన్నారు. త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబానికి పదవులు ఇవ్వడం కోసమా? తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడం కోసమా? తెలంగాణ వచ్చిందా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలలో రేషన్‌కార్డు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. 70శాతం పూర్తయిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి కమిషన్‌ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. ఈ పాపం ఎవరిది అని ప్రశ్నించారు. రూ.30వేల ప్రాజెక్టుకుకు లక్షా ఇరవై వేల కోట్ల ప్రజధానాన్ని వృధా చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుది పిచ్చి తుగ్లక్ డిజైన్ అని, ఇలాంటి మేడిగడ్డ వద్ద పిల్లర్ కుంగిపోతే ఎవరో కుట్ర చేశారని కేసు పెడతారా అన్నారు. కెసిఆర్ తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ కార్మికులకు సకల జనులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఎరువులు అందజేస్తుందని, గతంలో ఇలాంటి ఎవరులు ఎక్కడ లభించేవి కాదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని, రైతులు పండించిన పంటల కొనుగోలు మీద రూ.20వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సాయిల్ టెస్ట్ చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఎరువుల కోరతలు ఎక్కడా లేవన్నారు. ఇంటర్ స్టేట్ బ్యాన్ ఎత్తేసి రైతులు దేశంలో ఎక్కడైనా ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని మోడి ప్రభుత్వం కల్పించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజలు మోడి నాయకత్వానికి అండగా ఉండలన్నారు. తెలం గాణలో బిజెపిని ప్రజలు ఆశీర్వదించాలని, అండగా ఉండాలన్నారు.

# త్రిపుర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రసేనారెడ్డి



గురువారం అగర్తలలో త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్ ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. గురువారం ఉదయం అగర్తలలో బాధ్యతలు స్వీకరించారు. త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ దంపతులు బుధవారం అగర్తల చేరుకున్నారు. ఆ సమయంలో గవర్నర్ దంపతులకు ముఖ్యమంత్రి డా.మణిక్ సాహా, అతని మంత్రి వర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ఆగర్తలా విమానశ్రయంలో ఘనస్వాగతం పలికారు. అక్కడ కొత్త గవర్నర్‌కు గార్డు ఆఫ్ హనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన నియామకంపై రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హోంమంత్రికి ఇంద్రసేనారెడ్డి దన్యవాదాలు తెలిపారు. విమానశ్రయం నుంచి గవర్నర్ దంపతులు రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. గురు వారం ఉదయం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి డా.మాణిక్ సాహా, సీనియర్ అధికారులతో నల్లు ఇంద్రసేనారెడ్డి భేటి అయ్యారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సింఎ డా.మాణిక్‌సాహ వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ అధికారులు పారదర్శకత, జవాబుదారితనం పాటించా లన్నారు. సాధారణ పౌరులు సైతం సాధికారత సాధించేలా అంతా కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు గవర్నర్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన అభిమానులు పూలదండలతో ఇంద్రసేనారెడ్డిని సత్కరించారు.

# ఎమ్మెల్సీ కూచకుళ్ల బిఆర్ఎస్‌కు రాజీనామా

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నిల్లో టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా ఏడాదిన్నర కిందటే స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మరోసారి ఎంపికయ్యారు. చాలా కాలంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో సఖ్యత లేని కారణంగా పార్టీ మారుతున్నట్లు పలుమార్లు ప్రచారం జరిగింది. అందులో భాగంగా ముందుగా తన కొడుకు రాజేశ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చారు.

ఎన్నికలు సమీపిస్తుండడంతో దామోదర్‌రెడ్డి ఎట్టకేలకు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సీఎం కేసీఆర్‌కు పంపించారు. స్థానికంగా ఉన్న ఇబ్బదులు, పార్టీ అంశాలు, పలు సమస్యలు పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేయాల్సిందే!

## కేవలం ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోటీకే అనుమతి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు ఎన్నికల్లో పోటీ చేయాలంటే తమ ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని ఇప్పటి వరకు భావించేవారు.. కానీ ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలంటే తప్పకుండా తమ ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిందేనని ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. కేవలం ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా పోటీ చేయాలనుకునే వారికి మాత్రమే యూనివర్సిటీ ఉద్యోగాని రాజీనామా చేయకుండా సెలవులు పెడితే సరిపోతుందని యూనివర్సిటీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన లా డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒకరు ఖమ్మం జిల్లాలోని ఒక రిజర్వుడు స్థానం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారు. అందుకు సంబంధించి సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్ తనకు సెలవు మంజూరు చేయాలని.. ఎందుకోసమని చెప్పే కారణాల్లో తాను ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తున్నట్టు సెలవు మంజూరు పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తును పరిశీలించిన యూనివర్సిటీ ఈసీలో ఇదే అంశంపై ఇప్పటికే చర్చించినట్టు తెలిసింది. చర్చించిన అనంతరం యూనివర్సిటీకి సంబంధించిన విధివిధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఉన్నతాధికారులు యూనివర్సిటీలో పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్ లేదా ప్రొఫెసర్ ఎవరైనా ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలంటే ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి ఉంటుందని కేవలం ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి మాత్రమే యూనివర్సిటీ అనుమతి ఇస్తుందని వర్సిటీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అయితే ఇప్పటికే అసిస్టెంట్ ప్రొఫెసర్ సెలవు మంజూరు విషయంపై ఈసీలో చర్చించిన నేపథ్యంలో త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఇదే అంశాన్ని లేఖ రూపంలో ఇవ్వనున్నట్టు చెబుతున్నారు. ఇదే అంశంపై సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను వివరణ కోరగా తాను సెలవు మంజూరు కోసం యూనివర్సిటీకి దరఖాస్తు చేశానని చెప్పారు. గతంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉంటూనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. తన టర్మ్ ముగిసిన తరువాత తిరిగి ఉద్యోగంలో చేరారు. రెండోసారి కూడా పోటీ చేశారు.

# ‘కోడ్’ కష్టాలెన్నో!

## సొంత అవసరాలకు తీసుకెళుతున్న డబ్బుసైతం ఎన్నికల ఖాతాలోకే

## ఆధారాలున్నా వదలకుండా సీజ్ చేస్తున్న వైనం

## ఎన్నికల నిబంధనలు క్షేత్రస్థాయిలో బేఖాతర్

## సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు

## ఎన్నికల ప్రధానాధికారికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ సామాన్య ప్రజలను ఎన్నో కష్టాలకు గురి చేస్తున్నది. ఎన్నికల సంఘం నిబంధనలకు తోడు ఏ అవసరం కోసం తీసుకెళుతున్నా రూ.50 వేల కంటే ఎక్కువ నగదు పట్టుబడితే అవి ఎన్నికల ఖాతాలోకే వెళుతున్నాయి. దీంతో ప్రజలు ఏం చేయాలో అర్థం కాక తప్పని పరిస్థితుల్లో తమ సొమ్మును వదిలి వేయాల్సి వస్తున్నది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల మొదటి వారం నుంచి కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి రూ.50 వేల కంటే ఎక్కువ నగదును ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి తరలించ రాదు. ఒకవేళ అంతకంటే ఎక్కువ నగదును తరలించిన పక్షంలో అందుకు సంబంధించిన పత్రాలు, సరైన ఆధారాలు వాహన తనిఖీ సమయంలో సంబంధిత అధికారులకు చూపిం చాలి. అయితే, ఈ నిబంధనలతో సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల తనిఖీల పేరుతో పోలీసులు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు ఎక్కడో ఒకచోట వెలుగు చూస్తున్నాయి.

రూ.50 వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదును తీసుకెళుతున్న వ్యక్తులు తమ ఐడీ కార్డులతో పాటు ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎక్కడ డిపాజిట్ చేయడానికి వెళుతున్నారు వంటి వివరాలు ఆధారాలతో సహా చూపిన ప్పటికీ పోలీసులు వదలడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలనే విషయాన్ని జిల్లా కలెక్టర్లు, బ్యాంకు అధికారులు స్పష్టం చేస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారులు బేఖాతర్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.

ఇదిలా ఉండగా, మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులు, రేషన్ షాపుల నిర్వాహకులు ఈ ఎన్నికల నిబంధ నలతో ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరంతా సరుకుల కోసం ప్రభుత్వం ఖాతాలో డబ్బును బ్యాంకులో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ వాహన తనిఖీల సమయంలో పట్టు బడిన నగదును అధికారులు ఎన్నికల ఖాతాలోనే జమ చేస్తున్నారు. ఇక ఈనెలాఖరు నుంచి రాష్ట్రంలో వివాహాల సీజన్ ప్రారంభమవుతోంది. ఇందుకోసం వధూవరులు, వారి తల్లిదండ్రులు వివాహానికి సంబంధించిన బంగారం, ఆభరణాలు, పెళ్లి బట్టలు వంటి ఖరీదైన వస్తువులు కొనుగోలు చేయడానికి వెళ్లిన సమయంలోనూ ఎన్నికల నిబంధనల పేరుతో తలనొప్పులు తప్పడం లేదు. వివాహానికి సంబంధించిన డబ్బు అంటూ సంబంధిత ఆధారాలు చూపినప్పటికీ కోర్టులో తగిన ఆధారాలు చూపించి డబ్బును విడిపించు కోవాలని చెబుతుండటంతో అవాక్కయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇక ఎన్నికల కోడ్ పుణ్యమాని రాష్ట్రంలో ఇప్పటికే భూమి కొను గోలు, విక్రయాలకు సంబంధించిన లావాదే వీలన్నీ పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. ఎన్నికల కోడ్ అమలుకు ముందు ఒప్పందాలు చేసుకున్న రిజిస్ట్రేషన్లను సైతం ఎన్నికల వరకు వాయిదా వేసుకుంటున్నారు.

కాగా, ఎన్నికల కోడ్ కార ణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో కుండా తగిన చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాసింది. కోడ్ పేరుతో ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదనీ, దీనిపై క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రాసిన లేఖలో విజ్ఞప్తి చేసింది.



స్వాధీనపరుచుకున్న నగదును చూపిస్తున్న చెన్‌గోముల్ ఎస్ఐ గిరి

# ఆధారాలు లేని రూ.5 లక్షల నగదు స్వాధీనం

**పూడూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** ఓ వ్యక్తి నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న రూ.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ భైపాస్‌రోడ్డులో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ గుల్షన్ హోటల్ సమీపంలో బైపాస్‌రోడ్డుపై గురువారం ఎస్ఐ గిరి పోలీసు సిబ్బంధితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో గుల్షాన్ హోటల్ సమీపంలో ప్లాస్టిక్ సంచిని పట్టుకొని అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓవ్యక్తిని గమనించారు. అక్కడికి వెళ్లి సంచిని తెరచి చూడగా అందులో రూ.5లక్షల నగదు బయటపడింది. ఈ విషయంపై విచారించగా మండలం పరిదిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన దావూద్‌ఖాన్ (27)గా గుర్తించారు. డబ్బులకు సబంధించి ఎలాంటి ఆధారాలు చూపనందున అతనివద్దనుండి డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బిజెపి అభ్యర్థి రాజాసింగ్‌కు బెదరింపు కాల్!

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబరు 26, ప్రభాతవార్త:** గోషామహల్ నియోకవర్గం బిజెపి అభ్యర్ది టి.రాజాసింగ్‌కు బెదిరింపు కాల్ వచ్చినట్లు వెల్లడించారు. తనను, తన కుటుంబాన్ని, ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకు వస్తున్న యూపి సిఎం. యోగి అదిత్యనాథ్‌ను హతమారుస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చినట్లు రాజాసింగ్ తెలిపారు. ఈ మేరకు ఓ విడియోతో పాటుగా నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన లేఖను విడుదల చేశారు. అయితే తనకు ఇలాంటి బెదిరింపు కాల్స్ రావడం కొత్తేమీ కాదన్నారు. వాటిపై తాను సిపికి, డిజిపికి ఫిర్యాదు చేసినా వారిపై ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్‌లో సుమారు 6 నిమిషాల పాటు మాట్లాడిన ఆ వ్యక్తి తెలంగాణ ఎన్నికల ఫలితాలు వచ్చేలోపే చంపేస్తామని బెదిరించినట్లుగా తెలిపారు. ఎవరు ఎన్ని బెదరింపులకు పాల్పడిన తన సంకల్పం మాత్రం ఆఖండ హిందూ రాష్ట్ర సాధనే అని చెప్పారు.

# వరంగల్ పరిశోధనా కేంద్రంలో కొత్త వరి వంగడం సృష్టి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ విధానంలో మరో వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో దీన్ని రూపొందించారు. వరంగల్-1487గా పిలిచే ఈ సన్న గింజ వంగడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ వరి రకాలను మర పట్టిస్తేక్వింటాలు ధన్యానికి 57 నుండి 62 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయి. ప్రధానంగా యాసంగి పంటలో సన్న గింజలో నూక శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అభివృద్ధి చేసిన వరి వంగడానికి సంబంధించిన ధాన్యాన్ని మరపట్టిస్తే క్వింటాలుకు 70 కిలోల బియ్యం వస్తాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా నూక శాతం కూడా బాగా తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు.

# వచ్చే వారం నుండి పత్తి కొనుగోళ్లు

## కాటన్ కార్పొరేషన్‌చే 350 కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే వారం నుండి పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) శ్రీకారం చుట్టనుంది. ఇందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 350 కొనగుఒలు కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 నుండి 15 రోజుల్లో పత్తి కోతకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో పత్తి తీత ప్రారంభమై మార్కెట్లకు తీసుకురావడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సీసీఐ కేంద్రాలు, నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుల్లో రైతులకు కనీస మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. మార్కెటింగ్, అగ్నిమాపక, తూనికలు, కొలతలు, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల సహకారంతో పత్తి కొనుగోళ్లు చేపట్టనుంది. మార్కెటింగ్ శాఖ రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చూస్తుంది. అంతేకాకుండా పత్తిని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను సమకూర్చడం, మద్దతు ధరలు తెలిపేలా కొనుగోలు కేంద్రాలోకలన బోర్డుల ఏర్పాటు, జిన్నింగ్ మిల్లుల ఏర్పాటు తదితర అంశాలను పర్యవేక్షిస్తుంది. ఇక అగ్నిమాక శాఖ అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసి వాటి పనితీరును పర్యవేక్షిస్తుంది. తూనికలు, కొలతల శాఖ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తూకం యంత్రాలు, జిన్నింగ్ మిల్లుల్లోని వే బ్రిడ్జిలను, వ్యవసాయ, రెవెన్యూ శాఖకు కొనుగోళ్లకు సంబంధించి తగిన కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తాయి. పోలీసు కొనుగోళ్ల వద్ద శాంతి భద్రతల అంశాలను పర్యవేక్షించనుంది. కాగా రాష్ట్రంలో ఈ వానాకాలం సీజనులో 44.77 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. తద్వారా 40 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అవుతుందని మార్కెటింగ్ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తికి 7,020 రూపాయల చొప్పున కేంద్రం మద్దతు ధరను ప్రకటించింది. అయితే ప్రైవేటు వ్యాపారులు మాత్రం క్వింటాలు 6,800 రూపాయల నుండి 7 వేల రూపాయల వరకూ రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 38 of 2023**

Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Soudary Santhosh Kumar ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Mr. Soudary Santhosh Kumar,** S/o. Soudary Sadavalaiah, R/o. 18461, Street No. 9, Opp. Asta Lakshmi Silks, Chikkadapally, Secunderabad, Telangana - 500020. **Also at:** H. No. 1-1-18/25.TRT-109, Jawarharnagar, Hyderabad, Telangana - 500020. **Also at:** 5th Floor, Queens Plaza, Sp Road, Begumpet, Hyderabad, Telangana - 500016.

Please take the summons in the above **O. A. No. 38/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 30,14,820.08/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter in **24-11-2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **24.11.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **11th day of October, 2023.**
(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A. No. 560 OF 2023**

Between
ICICI BANK LTD. ...Applicant
AND
M/s ONLINE ENTERPRISES AND ANOTHER ...Respondent

To,
**D1) M/s. ONLINE ENTERPRISES**
Rep by its, Proprietor, Mohammed Azheruddin, Having, Regd Office 10-5-2/3/4/F, Opposite Maheswari Complex. Masab Tank, Hyderabad-500028.
**D2) Mohammed Azheruddin.**
S/o Mohammed Shareefuddin. R/o 6-2-975/706, Flat No. 706, 7th Floor, Kushal Towers Khairatabad, Hyderabad Telangana- 500 004

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

Please take the summons in the above O.A 560/2023 filed by the Applicant for recovery of Rs. 20,17,824,64/- (Rs. Twenty Lakhs, Seventeen Thousand, Eight Hundred Twenty Four and Sixty Four paisa Only) As on 23-03-2023 against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu daily newspaper Hyderabad. Edition and posted the Matter 30/11/2023.

In accordance with sub- section (4) of section 19 of the Act, you the defendants are directed as under:
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No III A of the original You are restrained from dealing with or disposing of secured assess or application;
3) such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assess over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number IIIA of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 30/11/2023.at 10.30 A. M at Debts Recovery Tribunal -II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 18th day of October, 2023.

REGISTRAR
Debts Recovery Tribunal - II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad

వార్త

న్యాయాన్ని, సుఖ సంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

-ఛార్లెస్ సయ్‌సర్

# స్థానిక సంస్థలకు మోక్షమెప్పుడు?

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యం స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారతరాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు.కానీ ఆచరణకు వచ్చేసరికి అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు స్థానికసంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. కొత్త అధికారాల సంగతి దేవుడెరుగు. చట్టంలో ఉన్న అధికారాలు కూడా ఇవ్వకపోవడం అటుంచి రానురాను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవమర్యాదలు తగ్గిపోతున్నాయేమోననిపిస్తున్నది. వాస్తవంగా పంచాయతీరాజ్‌వ్యవస్థ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పతన అవస్థకు చేరుకుంటున్నదని ఎందరో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతంగా చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే మరోకపక్క నిధులు, విధులు అప్పగించకుండా స్థానిక సంస్థల ప్రతినిధులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు.అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందువల్లనే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు రాజకీయనాయకులే పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. దాదాపు రెండువేల సంవత్సరాల క్రితం నుండే చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు,గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా ఆ గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం జరిగిన తర్వాత అవిఏమేరకు లక్ష్యసాధనలో గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి?తదితర అంశాలతో అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని వేశారు.ఆ బృందం సమగ్రంగా అధ్యయనం చేసి 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని,అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు వేశారు. ఎన్నో అధ్యయనాలు జరిగాయి. మార్పులు, చేర్పులు జరిగాయి. ఇప్పటివరకు ఆ స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వలేదని చెప్పొచ్చు. అంతేకాదు దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే30నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఆ చట్ట ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి వ్యవస్థను గందరగోళానికి నెట్టేశారు. కానీ ఆ చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు కూడా ఇవ్వడానికి పాలకులకు నేటికీ మనసు ఒప్పడంలేదు. మరోకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, ఆస్పత్రి కమిటీలు అంటూ కమిటీల మీద కమిటీలు వేస్తూ పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచులను ఉత్సవవిగ్రహంగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటరీ వ్యవస్థను నెలకొల్పడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేక పథకాలు,సంక్షేమ కార్యక్రమాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. అభివృద్ధి పనులకు నిధులు లేక, ప్రజాసమస్యలు తీర్చలేక, ప్రజలకు జవాబుచెప్పుకోలేక స్థానిక సంస్థల ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొన్ని గ్రామాల్లో గ్రామీణుల ఒత్తిడి తట్టుకోలేక అప్పుతెచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించి తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలుకూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రాన్ని నిలదీసే రాష్ట్ర పాలకులు చట్టప్రకారం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు, విధులు కేటాయించాలి. అప్పుడే గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మనిషి ఎదగడానికి ఇరవై ఏళ్లుగాని, ఇంకా ఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెకండ్ల యుద్ధం చాలు.



కింగ్ బడోయిన్

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రొనాల్డ్ రోస్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

పది కుటుంబాలు ఉన్న చోట, ఒక్కొక్కరిది ఒక్కో మనస్తత్వం ఉంటుంది. ఇలాంటి చోట 'నా మాటే నెగ్గాలి, నేను చెప్పిందే వినాలి' అని మూర్ఖంగా ప్రవర్తించడం మంచిదికాదు. అందరి అభిప్రాయాలు తెలుసుకొని మెజారిటీ వారి అభిప్రాయాలకు చోటుఇవ్వాలి.కలిసిమాట్లాడుకుంటుంటేసమస్యలు తెలుస్తాయి. అందరికి అర్థమవుతాయి. ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడానికి కొండంత సంస్కారం ఉండాలి. డాబు, దర్పం మనిషి గొప్పతనానికి నిర్వచనాలుకావనితెలుసుకోవాలి.మంచి, మర్యాద మనిషి విలువకు నిలువుట్టదాలని గ్రహించాలి. మనం మాట్లాడే మాట దూదిలా మెత్తగా ఉండాలి. అంతేకాని సూదిల గుచ్చుకునేలా ఉండకూడదు. అహం పెంచుకుంటే జీవితంలో కష్టాలుతప్పవు. మనశ్శాంతి లోపిస్తే ఆ జీవితం దుర్భరం అవుతుంది.ఎంత అంగబలం ఉన్నా మనిషికి ఆనందం అనేది ఉండదు.గర్వం,అహంకారం ఈరెండూకంటిలో నలుసు లాంటివి. వాటిని తొలగిస్తేనే స్వచ్ఛమైన సమాజాన్ని చూడగలం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పెరుగుతున్న జంప్ జిలానీలు!

తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న జరిగే ఎన్నికలకుగాను ఎమ్మెల్యే టికెట్ల కోసం ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల్లో, రాజకీయ నాయకులలో ప్రతి నియోజకవర్గంలో పార్టీల కండువాలు మారుతున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు పనిచేసిన రాజకీయ పార్టీలను ఇంతకాలం పార్టీని నమ్ముకొని ఉన్న సీనియర్ కార్యకర్తలను కాదని కేవలం పార్టీ టికెట్లకోసం,అధికార హోదాలకోసం ఒక్కొక్కరు తమ తమ రాజకీయ అనుభవంలో ఎన్నో రాజకీయ పార్టీలను మార్చడంజరుగుతుంది.ఆయాకార్యకర్తలను, నాయకులను కూడా వదిలిపెట్టి, తమ సొంతరాజకీయ అవసరాల కోసం పార్టీల జెండాలనువారి పలుకుబడికోసం మారుస్తున్నారు. ఈ ఎన్నికల సీజన్‌లో ఎన్నికల సమయం నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో, ఎవరు ఉండరో, ఎవరు మిగులుతారో కూడా అర్థంకాని పరిస్థితి..

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయివిలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులు సర్వీసుపరమైన విద్యారంగసమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరుతుంటే జీపీఎస్ అనే కొత్త విధానం తీసుకురావడం,యాప్‌లతో పనిభారం,పాఠశాల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం, సస్పెన్షన్లు వంటివి తీవ్రంగా బాధిస్తున్నాయి. పాఠశాలల విలీనంవల్ల ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.నాడు-నేడుపథకం కింద లక్షల రూపా యలు ఖర్చుపెట్టి మౌలికవసతులు కల్పించిన పాఠశాలలు సైతంవిలీన ప్రక్రియ కారణంగా మూసివేత స్థితికి వచ్చాయి. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని,2003డిఎస్సీ వారికి పాత పింఛను జీవో రద్దుచేయాలని, అంతర్ రాష్ట్ర బదలీలు చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాలిసి సురేష్, నెల్లూరుజిలా

### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటిఆరోగ్య సమస్యలు లేవని రుజువైతేఉద్యోగానికి అర్హుడిగాపరిగణిస్తారు.లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడుపాలనకు బాధ్యతవహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారి బాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడం లేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్యస్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలనుపూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### కోట్లల్లో ఎన్నికల ఖర్చులు

తెలంగాణరాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకోసం అభ్యర్థులఖర్చులు కోట్ల రూపాయలలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసుల తనిఖీలలో కోట్ల రూపాయలు అక్రమంగా తరలిస్తున్న సందర్భాల్లో పట్టుబడుతున్నారు.అభ్యర్థులు ఎన్నికలప్రచారంకోసం, ఓటర్లకు పంచడం కోసం, మందు, విందు సిట్టింగ్, సెట్టింగ్ ఖర్చుల కోసం విపరీతమైన డబ్బులు ఖర్చు చేస్తున్నారు.


- ఈ. వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

# బిసిలకు శాశ్వత ప్రయోజనాలేవి?

*తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది.ఇటువంటి తాత్కాలిక ప్రయోజ నాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగజారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపికైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం.*

**కైలసాని శివప్రసాద్**

భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా జాతీయ పార్టీలైన భారతీయజనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలకు ఆ రాష్ట్రంలోని బిసి ఓటర్లు మొట్టమొదట గుర్తుకువస్తాయి. దేశవ్యాప్తంగా బిసిలు యాభైఐదు శాతం ఉండడమే దానికి ప్రధాన కారణంగా భావింపవచ్చు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్, బిజెపిలు బిసిలపై అనేక రూపాలలో ఎనలేని ప్రేమను కురిపిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే బిసి కులాలకు చెందిన జనాభా లెక్కిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిసిలకు హామీ ఇచ్చింది. అదేవిధంగా ఈ వారంలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు అనేక వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు కేటాయించి బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని భావిస్తున్నట్లు బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచింది. డెబ్బై సంవత్సరాలకుపైగా భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు పరిపాలించాయి.ప్రస్తుతం కూడా దేశాన్ని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే పరిపాలిస్తూ ఉంది. అయినా నాటి నుంచి నేటి వరకు బిసిలకు జాతీయస్థాయిలో ఉన్న సమస్యలు, బిసిల కోరికలు తీర్చాలనే స్పృహ కాంగ్రెస్, బిజెపిలకు కలగకపోవడం ఆశ్చర్యకరం. కేంద్రంలో బిసిమంత్రిత్వశాఖ ఏర్పాటు, రాష్ట్రాలవారీగా దేశంలో ఉన్న బిసిజనాభా లెక్కించడం, స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం జనాభా దామాషా ప్రకారం పెంచడం, చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం,సాధారణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు, కేంద్ర సివిల్ సర్వీసులో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడం, జ్యూడీషియల్ వ్యవస్థలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలపై బిసిల నుంచి అనేక డిమాండ్లు అనేక దశాబ్దాల నుంచి వెలువడుతున్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు ఇటువంటి శాశ్విత ప్రయోజనాలు కల్పించడం విస్మరించి ఎన్నికలసమయంలో రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశాలపై కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీల అధిష్టానాలు హామీలు గుప్పించడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏవిధంగా సానుకూలంగా స్వీకరిస్తారు?దేశంలో ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లను కూడా 1990లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ మొట్టమొదట అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కూడా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీరామారావు అమలు చేశారు.ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. ఆసమయంలో అనేక అవకాశాలు వచ్చినా ఒక్కబిసి నేతకు కూడా ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించలేదు. ఈ విషయాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరచి ఉంటారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకత్వం బిసి కుల జనగణన అవశ్యకత గురించి ఇటీవల పదేపదే స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బిసిలలో స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నించడమే అందుకు ఉదాహరణంగా భావింపవచ్చు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాలు




కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి కుల జనగణన ఎందుకు విస్మరించిందో అంతుచిక్కని అంశం.అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో బిసి కుల జనగణన చేసి తెలంగాణలో బిసి కుల జనగణన గురించి ప్రస్తావించి ఉంటే కొద్దిగానైనా బిసిలలో కాంగ్రెస్‌పార్టీపై విశ్వసనీయత ఏర్పడిఉండేది. భారతదేశాన్ని ప్రస్తుతం పరిపాలిస్తున్న భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం బిసి జాతీయ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది. ఈ ఒక్క అంశం ప్రాతిపదికన తమదే బిసిల క్షేమం కోరేపార్టీ అని బిజెపి చెప్పుకుంటూ ఉంది. అదేసమయంలో బిసి కులజనగణన జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయడం ఆశ్చర్యకరం. అనేక దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుని ఇటీవల ఉభయ సభల్లో ఆమోదింప చేసుకుంది. ఆ మహిళా బిల్లులో ఒబిసిలకు కూడా స్థానం కల్పిస్తూ చట్టసవరణ చేయమని ఆ సమయంలో ఉభయసభల్లో ఉన్న రాజకీయ పార్టీలు అన్నీ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం ఈ విషయంపై బిజెపి తన స్పందన కూడా తెలియచేయకపోవడం గమనార్హం. స్వతంత్ర భారతావని ఆవిర్భావం నాటినుంచి నేటివరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోఉన్నా దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిల బతుకుల్లో నామమాత్రపు పురోగతి కూడా కనిపించడం లేదు అనేది నిర్వివాదాంశం. తమ బతుకులు బాగుపడాలంటే కేవలం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలందరూ భావిస్తున్నారు. అందువలనే తమకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని అనేక దశాబ్దాలుగా బిసిలు ఏకమై ఘోషిస్తున్నా కేంద్ర ప్రభుత్వంలో కనీస స్పందన కనిపించడం లేదు.వాస్తవంగా కులవృత్తులే బిసిల జీవనాధారం. ప్రస్తుతం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని రెడీమేడ్ బట్టల తయారీ, సెలూన్లు, డైరీల పేరుతో ఇప్పటివరకు బిసిలు జీవనాధారం కొరకు చేసుకుంటున్న అనేక కులవృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి. ఈ పరిణామంతో బిసిల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేతపరిశ్రమ ముఖ్యభూమిక పోషించింది. ఆ సమయంలో మహాత్మాగాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపు ఇచ్చి స్వయంగా రాట్నం ద్వారా బట్టలు నేసుకున్నారు. దీనిని ఆసరా చేసుకుని ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా గాంధీ మహాత్మునికి అత్యంత ప్రీతిపాత్రమైన చేనేత పరిశ్రమకు పెద్దపీట వేస్తానని ప్రధాని అనేక సందర్భాల్లో తెలియచేశారు.అందుకు పూర్తి వైవిధ్యంగా చేనేత కార్మికులకు ఇచ్చే జీతాలపై అయిదు శాతం జిఎస్టీ, నేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకుపై పన్నెండు శాతం జిఎస్టీ, రంగులపై పద్దెనిమిది శాతం జిఎస్టీ కేంద్రం విధించింది. అదేవిధంగా నేతపరిశ్రమకు అవసరమైన నూలు లాంటి ముడి సరుకుల ధరలు మోడీ ప్రభుత్వంలో రెట్టింపు అయ్యాయి. దీంతో చేనేత పరిశ్రమ కుదేలైపోయింది.ఈ పరిణామం బిజెపి మాటలకు చేతలకు పొంతన ఉండదని స్పష్టంగా తేటతెల్లం చేస్తుంది. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే.ఈ పరిస్థితి ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతికులస్తుడు తమ జీవనాధార వృత్తులు చేసుకోవడంలోఎదుర్కొంటున్నారు అనేది నిర్వివాదాంశం.ఈ కారణంగానే ఇటువంటి హృదయవిదారక సంఘటనలు తమ జీవనాధారాలలో అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న బిసిలు చట్టసభల్లో రాజ్యాధికారంలో వాటా కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది.ఇటువంటి తాత్కాలిక ప్రయోజనాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగ జారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపి కైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం. ●

# ప్రచార హోరు.. ఉచితాల జోరు

**రావుశ్రీ**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు నిండినా నేటికీ దేశ ప్రజల్లో నూటికి మూడోవంతు జనాభాకు మూడు పూటలా తిండిలేదు. సగం మందికిపైగా మంచినీరు లేదు. ఇక విద్యా, వైద్యం అందని ద్రాక్ష వలే ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో 1952 నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతూ ప్రజాబద్ధంగా అనేక పార్టీలు విజయం సాధించి, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి, పాలన కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ అనేక మందికి కనీస అవసరతలు అందకపోవడానికి కారణం ఏమిటి? ఇది ఆలోచన కలిగించే అంశం. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు దండుకునే క్రమంలో దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు మించి ఒకరికి మించి మరొకరు తాయిలాలు ప్రకటిస్తూ ఓటర్లకు గాలం వేసి గద్దె ఎక్కుతున్నారు. ఓటర్లు కూడా ఈ ఆకర్షణలో పడుతూ, భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా ఎవరైతే ఎక్కువ పథకాలు అమలు చేస్తానంటారో ఆ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇకనైనా ఇటువంటి వైఖరి ప్రమాదకరం అని గ్రహించాలి. సాధారణంగా ఎన్నికల సమయంలో పేదలకు బడుగుబలహీన వర్గాలకు కొన్ని సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు అమలుచేయడం సహజం. కానీ ఇటీవల కాలంలో కొన్ని పార్టీలు ప్రజలను సోమరులుగా తీర్చే విధంగా పథకాలు ప్రకటించడం ఆందోళన కలుగుతోంది. ఈ హామీలు అమలు చేసే క్రమంలో ముఖ్యంగా వివిధ రాష్ట్రాల ఖజానాలు ఖాళీ అయి, వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రతీరోజూ అప్పుల కోసం తిరిగే పరిస్థితి నెలకొంది. ఉన్న ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టడం లేదా అమ్మడం ద్వారా నిధులు సమకూర్చే విధానం పరిపాటిగా మారిపోయింది. వాస్తవానికి నిజమైన అభివృద్ధి కుంటుపడింది. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం దేశంలో తాండవిస్తుంది. అధిక ధరలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇకనైనా ప్రజలు, పాలకులు మేల్కొనాలి. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజల జీవితాల్లో నిజమైన సుస్థిర



అభివృద్ధి కొరకు విద్య,వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు రాజకీయ పార్టీ తమ అజెండాలో చేర్చాలి. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. అధిక ధరలకు గొళ్లెం వేసే నియంత్రణచట్టాలకు హామీ ఇవ్వాలి. దేశంలో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది యువత గ్రాడ్యుయేషన్, బి.టెక్ వంటి చదువులు చదివి బయటకు వస్తుంటే వారి బతుకులకు భరోసా ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశాలు రూపొందించాలి. ముఖ్యంగా పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇక వ్యవసాయ రంగంలో రైతులకు, కౌలు రైతులకు లాభసాటిగా ఉండే పథకాలకు శ్రీకారం చుట్టాలి. అసంఘటిత కార్మికుల జీవితాలను మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. ప్రజలు, ఓటర్లు ముఖ్యంగా యువత తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అనగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలకు చేరువ కావాలి. అంతేకానీ, తాత్కాలిక ఉపశమనం పొందే పథకాలను ప్రకటించే పార్టీలను దూరంగా ఉంచాలి. మద్యం, డబ్బులు, వివిధ రకాల బహుమతులకు ఆశ పడకుండా ఓటర్లు తమ భవిష్యత్తును తామే స్వతంత్రంగా ఓటు ద్వారా నిర్మించుకోవాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు మంచి రాజ్యాంగం ఇచ్చాను, దాన్ని సక్రమంగా అమలు పరుచుకోండి అని ఆయన చేసిన సూచన, మనం అందరం పాటించాలి. అప్పుడే అందరి అభివృద్ధి సాధ్యం. అంకెలు ర్యాంకులు, సంఖ్యలు చూసి భుజాలు చరుచుకోరాదు. నిజంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందితే, ఇంకా ఉచితాలు, రాయితీలు ఎందుకు? ఆకలి సూచిలో ఎలా ఉన్నామో అంతర్జాతీయ సర్వేలు చెబుతున్నాయి కదా! అందుకే వాస్తవాలు అందరూ గ్రహించాలి. మబ్బుల్లో విహరించరాదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు నేడు దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, వ్యవసాయ సంక్షోభం, అసంఘటిత కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సిపియస్ సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, మహిళల ఇబ్బందులు, ఆకలి కేకలు, మంచినీరు, విద్యావైద్యం వంటి విషయాలపై సమస్యలు పరిష్కారం కోసం ఒక పటిష్టమైన అజెండాతో భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ప్రణాళికలతో ప్రజల ముందుకు రావాలి. బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వరంగ సంస్థలను ధారాదత్తం చేసే పార్టీలకు చెల్లుచీటి ఇవ్వాలి. ప్రోత్సహాల పేరుతో బకాయిలు రద్దు, మాఫీ, రైట్ ఆఫ్ వంటి చర్యలు మానుకోవాలి. ప్రజలు, ఓటర్లు కూడా దీర్ఘకాలిక మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీలకు మద్దతు తెలపాలి. అంతేకానీ తాత్కాలిక తాయిలాలు వలలో చిక్కుకుని భవిష్యత్తును ఛిద్రం చేసుకోరాదు. ●

# ఇదే అదును..కొడవళ్లకు పదును

**గుర్రం రామ్మోహన్ రెడ్డి**

రాజకీయ కొలిమిలో సుత్తీ కొడవళ్లకు పదును పెట్టాలి. బలాన్ని బలగాన్ని సమీకరించి విప్లవ శంఖం పూరించాల్సిన చారిత్రక కర్తవ్యం వామపక్షాలపై ఉంది.భారతీయ ఆ మాట కొస్తే తెలుగు నేలపై వామపక్షాల పోరాటాలకు ప్రజాదరణకు కొదవలేదు. ఎన్నికల నగరా మోగిన క్రమంలో 'ఇదే అదునుగా' కొడవళ్లకు పదును పెట్టాల్సిన అవసరం, అవశ్యకత వామపక్షాలపైన ఉంది. ప్రజా, భూపోరాట కొలిమి నుంచి ఎగిసిపడిన సుత్తె కొడవళ్ల శత్రువును నిర్మూలించేందుకు ఆయుధం కావాలి. ఎన్నికల షెడ్యూలు వచ్చింది. ఇంకా ఏమాత్రం కాలయాపన చేయకుండా వామపక్షాలు జెండాలు పక్కన పెట్టి ఎన్నికల అజెండా రూపకల్పన చేసి కొడవళ్లను శత్రువర్గాన్ని నిర్మూలిచేందుకు ఆయుధం కావాలి. సిపిఐ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర సమితి వామపక్షాలు ఆ మాటకొస్తే సిపియం, సిపిఐ కలిసి పనిచేయలేదు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన టి.ఆర్.యస్ 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి అధికారం చేపట్టింది. తరువాత ముందస్తుగా 2018లో రెండవసారిగా గెలిచింది. 2014లో 64 సీట్లు, 2018 లో 84 సీట్లు సంపాదించి రెండోసారి అధికారంలోకి వచ్చింది. లోపాయికారిగా బిజెపి, బి.ఆర్.యస్ జత కట్టాయి. బిజెపిని నిలువరించడానికి సిపిఐ, సిపిఎం గత నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌గా ఉన్న పార్టీ బిఆర్ఎస్‌గా మారడంతో వామపక్షాలను గులాబి దళపతి తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సిపిఐ, సిపిఐ(యం) వేర్వేరుగా, ఐక్యంగా సమాలోచనలు రాజకీయ అంశాలపై లోతుగా చర్చించిన అనంతరం మునుగోడు తోటలో ఎర్రమందరాలుగా నిలిచాయి. బిజెపి అభ్యర్థి బలమైన ఆర్థిక శక్తివంతుడు కావడంతో ఆయనను నిలువరించేందుకు గులాబి దళపతి సిపిఐ, సిపియం నేతలలో దఫదఫాలుగా చర్చలు జరిపిన నేపథ్యంలో గులాబికి అండగా నిలువాలని సిపిఐ, సిపియం రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. మునుగోడులో ఎర్ర మందారాల సహకారంతో గులాబి వికసించి 10వేల ఓట్లతో విజ యదుందుభి మోగించింది. మునుగోడు ఎన్నికల ముందు, ఎన్ని కల తరువాత బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కలిసి అసెంబ్లీ ఎన్నికల గోదాలో తలపడుతాయని, రాజకీయ విశ్లేషకులు భావించారు. మునుగోడులో బాసటగా నిలచిన సిపిఐ, సిపియం ఆలోచనలను, అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, ఆయా పార్టీల నాయకుల మనోగతాన్ని తెలుసుకోకుండా ఏకపక్షంగా గులాబి దళపతి ఆగస్టు 21, 2023న బిఆర్‌యస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. బిఆర్‌యస్‌కు బాసటగా నిలుస్తే తమను నిలువునా మోసం చేశారని వామపక్షనేతలు మండిపడుతున్నారు. మిత్రద్రోహానికి గులాబి దళపతి పాటుపడ్డారని, సిపిఐ, సిపియం నేతలు ఆగ్రహంతో తమ అభిప్రాయాన్ని బాహాటంగా వ్యక్తం చేశారు. మిత్రద్రోహం చేసిన గులాబికి గుణపాఠం చేప్తామని, వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తామని పలు సందర్భంలో వామపక్ష నేతలు ప్రతిన బూనిన విషయం తెలిసిందే. మునుగోడులో గట్టెక్కిన తరువాత మరో వాదనను తెరపైకి తెచ్చారు. సిపిఐ, సిపి యం ఇండియా కూటమిలో ఉన్నందున బిఆర్‌యస్, సిపిఐ, సిపిఎంతో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కలిసి ఎన్నికల ప్రయా ణం చేయలేం. మీతో జతకట్టలేమని గులాబి దళపతి పక్షాన ఆ పార్టీ ప్రతినిధులు సిపిఐ, సిపియం నేతల వద్దకు పంపి ఆ విష యాన్ని చెప్పించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు. శాశ్వత మిత్రులు ఉండరని, రాజకీయ నేత కామరాజ్ నాడర్ ఎప్పుడో చెప్పినప్పటికీ వామపక్షాలు నమ్మి మోసపోయారు. బిఆర్‌యస్, బిజెపి పరస్పర అంగీకారం ఉన్నదన్న విషయం బహి రంగ వాస్తవమే. ఎన్నికల షెడ్యూల్డు వెలువడిన క్రమంలో సిపిఐ, సిపియంతోపాటుగా, సిపిఐ, ఎమ్మెల్యే, సిపిఐ యం.ఎల్. సిపిఐ లిబరేషన్ ఇతర రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల సమరంలో తలపడాలని మెజార్టీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జాతీయ స్థాయిలో వివిధ అంశాలపైన వామపక్ష పార్టీలు సంఘటితంగా, సమైక్య రాగం వినిపిస్తున్న సంగతి తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ, సిపియం వేర్వేరుగా చాలా సందర్భాల్లో ఐక్య అజెండాతో పోరా టాలు సాగిస్తుండటం మంచి పరిణామమే. 9 వామపక్ష పార్టీలు కలసి పోటీ చేస్తే సంఘటిత శక్తిని నిరూపించి శత్రువు వర్గాల్లో వణుకు పుట్టే అవకాశం ఉంది. చాలా కాలంగా ఐక్య ఉద్యమాలతో అరుణ పతకాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిన సిపిఐ, సిపియం పార్టీలపైన చారిత్రక కర్తవ్యం ఉంది. బి.ఆర్.యస్, బిజెపి పార్టీలను నిలువరించేందుకు సుత్తి కొడవళ్లకు సానబెట్టి ఎన్నికల రణరంగంలోకి దిగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. బలమైనపోరాట క్షేత్రాలైన ఖమ్మం, కొత్తగూడెం, పినపాక, వైర, మధిర, మునుగోడు దేవరకొండ, హుస్నాబాద్, పరకాల,మహబూబ్‌బాద్, భువనగిరి, నల్లగొండ, తుంగతుర్తీ, హుజూర్‌నగర్, కోదాడ, చేవళ్ల, బెల్లంపల్లి, అసీఫాబాద్, సంగారెడ్డి ఇలా దాదాపు 50 నుంచి 80 శాసనసభ నియోజకవర్గాల్లో సిపిఐ,సిపియం, పార్టీలకు పట్టు ఉంది.సిపిఐ, సిపియంతోపాటు ఇతర వామపక్ష ప్రగతిశీల పార్టీలు కలిసి పనిచేస్తే గులాబి దూకుడుకు కళ్లెం వేయవచ్చు. సిపిఐ, సిపియం గులాబిని నిలువరించేందుకు ఐక్యంగా పనిచేస్తుంటే బహు జన లెఫ్ట్‌ఫ్రంట్ మరోవంక తమ అభ్యర్థులను ప్రకటిం చడంలో వామపక్షాల ఐక్యతకు, దెబ్బతింటున్న భావన సహజంగా కలుగుతుంది. సిపిఐ, సిపియంతో బి.ఎల్.ఎఫ్ జతకడితే మరింత శక్తివంతంగా శత్రువులను ఓడించేందుకు వీలవుతుంది. బలం బలగం ఉన్న సిపిఐ, సిపియం పార్టీలు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాలపై దృష్టి సారించి ఎన్నికల రణరంగంలో తలపడాలని తెలంగాణలోని మెజార్టీ ప్రజలు వామపక్ష ప్రగతిశీల, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులు ఆకాంక్షిస్తున్నాయి. ●

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి



## రాష్ట్ర మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆయన ప్రభుత్వంపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్, బిజెపి మాజీ నేత సత్యపాల్ మాలిక్ మళ్లీ ధ్వజమెత్తారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని, అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండింటినీ నెరవేరుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖాముఃలో సత్యపాల్ మాలిక్ అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ వీడియోను రాహుల్ గాంధీ తన సామాజిక మాధ్యమం ఛానెల్‌లో పోస్టు చేశారు. అధికరణం 370 రద్దు కన్నా జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తొలగించడమే స్థానికుల మనసులను అధికంగా గాయపరిచిందని సత్యపాల్ మాలిక్ తెలిపారు. ఆ అభిప్రాయంతో ఏకీభవించిన రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రలో ఈ విషయాన్ని గుర్తించానని అన్నారు. జమ్మూకశ్మీర్ సమస్యను సైనిక బలంతో పరిష్కారం కాదని, ప్రజల విశ్వాసాన్ని పొందితే ఏదైనా సాధించగలరని మాలిక్ అన్నారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని మోదీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ అధికార వ్యామోహంతో ఉన్నారని, ప్రతి చిన్న విషయాన్ని ప్రచారం కోసం వినియోగించుకుంటున్నారని ఆక్షేపించారు.

# హమాస్‌ను ఉగ్రసంస్థగా భారత్ గుర్తించాలి: ఇజ్రాయెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** హమాస్‌తో పోరువేళ, తమ కార్యకలాపాలకు భారత్ అందిస్తోన్న మద్దతుపై ఇజ్రాయెల్ హర్షం వ్యక్తం చేసింది. అదే సమయంలో భారత్ కూడా హమాస్‌పై కఠిన వైఖరి అనుసరించాలని కోరుకుంటోంది. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా హమాస్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు మనదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి నవోర్ గిలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్యమైన దేశాలు మనతోనే ఉన్నాయి. అవి ప్రజాస్వామ్యాలు. ఇక భారతదేశం హమాస్‌ను ఉగ్రసంస్థగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను' అని మీడియాతో మాట్లాడుతూ గిలన్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరోపా సమాఖ్య వంటివి హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాయని చెప్పారు. దీనికి సంబంధించి తాము ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడామన్నారు. 'హమాస్ దాడి తర్వాత దాని గురించి ఇక్కడి అధికారులతో మేం మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే సంప్రదింపులు జరుగుతున్నాయి. ఆ చర్చ స్నేహపూర్వకంగా ఉంది. నా అంచనా ప్రకారం మన రెండు దేశాలు ఉగ్ర ముప్పును అర్థం చేసుకున్నాయి. అయినా, ఇది ఒకరు ఒత్తిడి తెచ్చే అంశం కాదు. ఉగ్రవాద వ్యతిరేకన కార్యకలాపాలు, ఇతర వ్యూహాత్మక విషయాల్లో మేం ఒకే రకమైన అభిప్రాయాలతో ఉన్నాం' అని అన్నారు. అక్టోబరు 7న తమ దేశంలోకి చొరబడి మారణహోమం సృష్టించిన హమాస్‌ను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తోంది. ఈ సమయంలో కొద్దిరోజుల క్రితం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఆ సందర్భంగా ఇజ్రాయెల్‌కు అన్నివిధాల అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో తమ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్, గాజాలో మానవతా పరిస్థితులపై స్పందిస్తూ, ఇరు వర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలని కోరింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించొద్దన్నారు.



### ఇజ్రాయెల్‌పై దాడికి ముందు.. 500 మంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ శిక్ష!

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ పాత్ర ఉందని బలపర్చేలా తాజాగా ఓ కథనం బయటికొచ్చింది. ఆ దాడికి ముందు కొంతమంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. తమ దేశంపై హమాస్ మిలిటెంట్ల భీకర దాడి వెనుక ఇరాన్ హస్తం ఉందని ఇజ్రాయెల్ గట్టిగా ఆరోపిస్తున్న విషయం విదితమే. ఈ ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7వ తేదీ నాటి దాడికి కొద్ది రోజుల ముందే.. వందలాది హమాస్, పిఐజె ఉగ్రవాదులకు ఇరాన్ స్వయంగా శిక్షణ ఇచ్చినట్లు తాజాగా ఓ వార్తా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీయ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి).. సెప్టెంబరులో దాదాపు 500 మంది హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ మిలిటెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనం వెల్లడించింది. నిఘా సంస్థలకు చెందిన విశ్వసనీయర వర్గాలను ఉటంకిస్తూ ఈ కథనం ప్రచురించింది. ఇరానియన్ బ్రిగేడియర్ జనరల్ ఇస్మాయిల్ ఖానీ కూడా ఈ శిక్షణ కార్యకలాపాలను పర్యవేక్షించినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేగాక, (అక్టోబరు 7 నాటి) దాడికి ఐదు రోజుల ముందు లెబనాన్ రాజధాని బీరట్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇజ్రాయెల్‌పై హమాస్ 'ఆపరేషన్'కు ఇరాన్ భద్రతా అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ది వాల్‌స్ట్రీట్ జర్నల్ మరో కథనంలో వెల్లడించింది. బీరట్‌లో జరిగిన పలు సమావేశాల్లో హమాస్, హెజ్‌బొల్లా ప్రతినిధులు, ఇరాన్ భద్రతా అధికారులు ఈ దాడి గురించి చర్చించినట్లు పేర్కొంది. ఆగస్టు నుంచి జరిగిన ఈ సమావేశాల్లో కనీసం రెండింటికి ఇరాన్ విదేశాంగ మంత్రి కూడా హాజరమైనట్లు సదరు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తమ దేశంపై హమాస్ దాడిలో ఇరాన్ కీలక పాత్ర పోషించిందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ కథనం వెలువడడానికి కొద్ది గంటల ముందు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'ఈ యుద్ధానికి ముందు శిక్షణ, ఆయుధాల సరఫరా, ఆర్థికంగా, సాంకేతికంగా హమాస్‌కు ఇరాన్ సహకారం అందించింది. ఇప్పటికీ హమాస్‌కు ఇరాన్ సాయం కొనసాగుతూనే ఉంది' అని ఆరోపించారు.



అటు, అమెరికా దీనిపై గతంలో స్పందిస్తూ.. హమాస్‌కు ఇరాన్ మద్దతు ఉందనడంలో ఎలాంటి రహస్యం లేదని పేర్కొంది. అయితే, హమాస్ తాజా దాడిలో ఇరాన్ అధికారులకు నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు స్పష్టమైన ఆధారాలు మాత్రం లేవని వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఇరాన్ స్వాగతించింది. అయితే, ఉగ్ర సంస్థకు ఇరాన్ నిధులు సమకూర్చుతోందన్న ఇజ్రాయెల్ వాదనలను మాత్రం ఆ దేశం కొట్టిపారేసింది. ఇక, దాడి సమయంలో హమాస్ ప్రయోగించిన రాకెట్లు, వినియోగించిన ఇతర ఆయుధాల్లో చాలావరకు ఇరాన్ నుంచి వచ్చినవే అనే అనుమానాలు కూడా ఉన్నాయి.

### సురక్షిత ప్రాంతంలో జర్నలిస్టు కుటుంబం దుర్మరణం!

హమాస్ జరిపిన ఉగ్రదాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న వైమానిక దాడులతో సామాన్య పౌరుల బతుకులు దారుణంగా తయారయ్యాయి. ఓ పాత్రికేయుడు తన కుటుంబాన్ని కోల్పోయారు. కతర్‌కు చెందిన అంతర్జాతీయ మీడియా సంస్థ 'అల్‌జజీరా' గాజా బ్యూరో చీఫ్ వాయెల్ దాహ్‌దౌ భార్య, కుమారుడు, కుమార్తె, మనవడు వైమానిక దాడుల్లో మృతి చెందినట్లు ఆ ఛానెల్ వెల్లడించింది. ఈ మృతికి సంబంధించిన దృశ్యాలు 'అల్‌జజీరా' ప్రసారం చేసింది. అల్ జజీరా సంస్థలో దాహ్‌దౌ ప్రముఖ పాత్రికేయుడు. ఆయన గాజాలో సాయుధ ఘర్షణను కవర్ చేస్తున్నారు. తనకు జరిగిన నష్టంపై మీడియాతో మాట్లాడుతూ, 'పెద్ద సంఖ్యలో ప్రజల ఇళ్లపై బాంబుల వర్షం కురుస్తోంది. మహిళలు, పిల్లలపై జరుగుతోన్న ఈ విషాదం, ఏ విపత్తు కంటే తక్కువ కాదు' అని వాపోయారు. అల్-అక్సా ఆసుపత్రిలో మృతి చెందిన తనవారి కోసం ఆయన కుమిలిపోతున్న దృశ్యాలను అల్‌జజీరా ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. ఆయన కుటుంబానికి చెందిన మరికొందరు ఈ దాడి నుంచి బయటపడ్డారని పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ సైన్యం ఈ మరణాలను ధ్రువీకరించలేదు. గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులతో లక్షలాది మంది ఇళ్లను వదిలి దక్షిణ ప్రాంతంలోని శిబిరాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. మధ్య, దక్షిణ గాజాలోనూ దాడులు చేస్తుండడంతో మరణాల సంఖ్య తీవ్రంగా ఉంటోంది. కానీ తాము హమాస్ కమాండర్లే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ అంటోంది. ఈ యుద్ధం కారణంగా మధనపడు గాజాలోని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నుసీరత్ శరణార్థి శిబిరంలో ఈ పాత్రికేయుడి కుటుంబం తలదాచుకున్నట్లు తెలుస్తోంది. దీనిని ఇజ్రాయెల్ దళాలు సురక్షిత ప్రాంతంగా పిలుస్తాయి. కానీ అక్కడే ఈ మరణాలు సంభవించడం విశేషం. ప్రస్తుతం గాజాలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు ప్రాణభయంతోనే పనిచేస్తున్నారని, గాజా సిటీ నుంచి దక్షిణ ప్రాంతం వైపు వెళ్తున్నారని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో వేసుకున్న టెంట్లు పగటిపూట న్యూస్‌రూమ్‌లుగా, రాత్రి పూట డార్మెటరీలుగా మారుతున్నాయని తెలిపాయి. వలసవెళ్లిన 30వేల మంది నాస్సర్ ఆసుపత్రిలో ఆశ్రయం పొందుతున్నారు. దాంతో కనీస సదుపాయాలు అందడం గగనమైపోతోంది. ఆసుపత్రిలోని జనరేటర్లతో పాత్రికేయులు తమ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు ఛార్జింగ్ చేసుకుంటున్నారు. ఇక మహిళా పాత్రికేయులు ఆసుపత్రి బయట పార్క్‌చేసిన కార్లలో రాత్రుళ్లు నిద్రిస్తున్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో తక్కువ నీరు తాగుతున్నట్లు ఓ మీడియా సంస్థలో పనిచేస్తోన్న విస్సమ్ యాసిన్ వెల్లడించారు. అక్టోబరు 7వ తేదీన గాజాలో ఉన్న తన ఇంటిని వదిలివచ్చానని, ఇప్పటి వరకు తిరిగివెళ్లలేదని చెప్పారు. ఇజ్రాయెల్ దాడుల్ని కవర్ చేశానని, అయితే ఇంతటి క్లిష్టపరిస్థితుల్ని మాత్రం చూడలేదని చెప్పారు.



# గెహ్లాట్ కుమారుడికి ఇడి సమన్లు

**జైపూర్, అక్టోబరు 26:** మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ డోటాస్రా, మహువా నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నివాసాల్లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ కుమారుడు వైభవ్‌కు ఈడీ సమన్లు జారీచేసింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన కేసులో వైభవ్‌కు ఈ సమన్లు అందినట్లు తెలిసింది. ఈ కేసులో వైభవ్‌ను ప్రశ్నించేందుకు అక్టోబరు 27న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఈడీ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక పరీక్షా పత్రం లీక్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో గురువారం సోదాలు చేపట్టింది. సీకర్, జైపూర్‌లో గోవింద్ సింగ్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలు, మహువా కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా నివాసంతో సహా పలు ప్రాంతాల్ల గురువారం తెల్లవారుజాము నుంచి ఈడీ తనిఖీలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఎన్నిలకు కొద్ది రోజుల ముందు ఈడీ ఇలా సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ కేంద్రంపై ధ్వజమెత్తారు. 'అక్టోబరు 25న, రాజస్థాన్ మహిళల కోసం కాంగ్రెస్ హామీలు ప్రకటించింది. ఆ మరుసటి రోజు అక్టోబరు 26న రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్‌పై ఈడీ దాడులకు దిగింది. నా కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. రాష్ట్రంలో మహిళలు, రైతులు, పేదలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రయోజనాలను పొందాలని బిజెపి కోరుకోవడం లేదు. అందుకే ఇలా ఈడీతో 'ఎర్ర గులాబీలు' పంపిస్తోందని నేను చాలా సార్లు చెప్పాను. నా మాటలు ఇప్పుడు మీకు అర్థమయ్యే ఉంటాయి' అని గహ్లోత్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. 200 శాసనసభ స్థానాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 3న ఫలితాలను ప్రకటించనున్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం - 22 మంది మృతి

**వాషింగ్టన్, అక్టోబరు 26:** కాల్పుల మోతతో అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడింది. మైనేలోని లెవిస్టన్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 22 మంది మృతి చెందగా, మరో 60 మంది వరకు గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. లెవిస్టన్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్, బౌలింగ్ అలే వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. రద్దీగా ఉన్న ఈ ప్రాంతాల్లో దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కాల్పుల నుంచి ప్రాణాలు కాపాడుకొనేందుకు పరుగులు తీశారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పులు జరిపినట్లు భావిస్తున్న అనుమానితుడి ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో అతడు సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో కనిపించాడు. గతంలో యుఎస్ ఆర్మీలో పనిచేసిన ఓ రిజర్వ్ సభ్యుడిగా అతడిని అనుమానిస్తున్నారు. నిందితుడిని రాబర్ట్ కార్డ్‌గా గుర్తించారు. ఇతడు మైనేలోని యుఎస్ ఆర్మీ రిజర్వ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఫైర్‌ఆర్మ్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసి రిటైర్ అయినట్లు పోలీసులు తెలిపారు. 40ఏళ్ల మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మైనే ప్రాంతంలోని ఓ మానసిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో అతడి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. నిందితుడి వద్ద ఆయుధం ఉందని, అతడు అత్యంత ప్రమాదకర వ్యక్తి అని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మరోవైపు కాల్పులు జరిగిన ప్రాంతానికి 8 మైళ్ల దూరంలోని లిస్బన్ ప్రాంతంలో ఓ అనుమానాస్పద కారును పోలీసులు గుర్తించారు. అది నిందితుడిదే అయి ఉంటుందని భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు సమాచారం అందినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. మైనే గవర్నర్ జానెత్ మిల్స్, అక్కడి సెనెటర్లతో బైడెన్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో మైనేకు అండగా ఉంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొంది.

# బిజెపి డర్టీ గేమ్ ఆడుతోంది

## పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబర్ 26:** ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి దాడులు నిర్వహించి బిజెపి డర్టీ గేమ్ ఆడు తోందని మండిపడ్డారు. కేవలం విపక్ష పార్టీల నేతలపైనే దాడులు జరుగుతున్నాయని, బిజెపి నాయకుల ఇళ్లపై మాత్రం దాడులు జరగడంలేదని, అసలు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ కేంద్ర దర్యాప్తు సంస్థలు అడుగు పెట్టడం లేదన్నారు. ఒక్క బిజెపి నాయకుడి ఇంటిపైనా అయినా ఐటి దాడులు జరిగాయా? అని ఆమె ప్రశ్నించారు. తనకు అడ్డుగా ఉన్నరన్న నెపంతో ప్రతి పక్ష పార్టీల్ని దెబ్బతీసేందుకుబిజెపి ఈ దాడులు చేయిస్తోందంటూ ఆమె ధ్వజమెత్తారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని ఎన్‌సిఇఆర్‌టి కమిటీ సిఫార్సుపై కూడా మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హఠాత్తుగా ఈ అంశాన్ని ఎందుకు తెరమీదకు తీసుకొచ్చారని నిలదీశారు. నోట్ల రద్దు, జిఎస్టీ గురించి ప్రస్తావిస్తూ చరిత్రను మార్చాలనుకునే మహ్మద్ బిన్ తుగ్లక్‌లా బిజెపి మారిందన్నారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కావాలని బిజెపి చెబుతోందని అయితే వాస్తవానికి దానర్థం సబ్కా సాథ్‌సబ్‌కా వినాశనం అని అభివర్ణించారు. విశ్వభారతి ఠాగూర్‌దేనని, అయితే ఆ యూనివర్సిటీకి యునెస్కో వారసత్వ హోదా లభించినప్పుడు ఫలకాల్లో ఆయన పేరు లేదని గుర్తుచేశారు. ఆయన్ను అవమానపరచడమేనన్నారు.

# భద్రత కలిగిన నగరాల్లో చెన్నైకి మొదటి స్థానం

**చెన్నై, అక్టోబర్ 26:** దేశంలో భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై మొదటి స్థానంలో నిలిచింది. గూగుల్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బోస్నియా, హెర్జెగోవీనా, బంజాలూకా విశ్వవిద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లేటన్ ఆడమోవిక్.. సెర్బియాకు చెందిన నంబియో అనే ప్రైవేటు సంస్థను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ ద్వారా ఆయన ప్రపంచంలోని ముఖ్యనగరాల భద్రతపై సర్వే నిర్వహించారు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేల ఆధారంగా, విధులకు వెళ్లే మహిళల భద్రత తదితర అంశాలపై సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలు ఇటీవల విడుదల కాగా, భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై జాతీయస్థాయిలో మొదటి



స్థానంలోను, అంతర్జాతీయ స్థాయిలో 127వ స్థానంలో నిలిచింది. ఇక ఈ యేడాది ప్రారంభంలో అవతార్ అనే సంస్థ జీవన పరిస్థితులు, భద్రత, మహిళలకు ప్రాధాన్యం కల్పించే అంశాలు తదితరాలపై సర్వే నిర్వహించగా, అందులో 10 లక్షల మందికి పైగా ప్రజలు ఉన్న నగరాల జాబితాలో 78.4 పాయింట్లతో చెన్నై మహిళలకు అత్యంత భద్రత కల్పించే నగరంగా ఉన్నట్లు ప్రకటించారు. తాజాగా దేశంలోనే భద్రత కలిగిన నగరంగా చెన్నై ఎంపిక కావడంపై నగర పోలీసు శాఖ హర్షం ప్రకటించింది. భవిష్యత్తులోనూ ప్రజలకు తగిన భద్రత కల్పించేలా కృషి చేస్తామని నగర పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్ రాథోడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# 8 మంది భారత నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష!

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులకు కొన్ని నెలల నుంచి ఖతార్ నిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా వీరికి అక్కడి కోర్టు మరణశిక్ష విధించింది. గూఢచర్యం ఆరోపణలపై వీరికి ఈ శిక్ష పడినట్లు సమాచారం. ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష పడినట్లు వార్తలు రావడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వార్త తమనెంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వెల్లడించింది. 'నేవీ మాజీ అధికారులకు ఖతర్ కోర్టు మరణశిక్ష విధించిందన్న విషయం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ తీర్పునకు సంబంధించి పూర్తి సమాచారం కోసం వేచిచూస్తున్నాం. బాధితుల కుటుంబ సభ్యులతోపాటు న్యాయ బృందంతో టచ్‌లో ఉన్నాం. చట్టపరంగా ఉన్న అన్ని అవకాశాల కోసం అన్వేషిస్తున్నాం. ఈ కేసుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాం. ఈ తీర్పునకు సంబంధించిన విషయాన్ని ఖతర్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం' అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. గోప్యతకు సంబంధించిన కారణాల దృష్ట్యా ఈ కేసుపై ప్రస్తుతం ఎక్కువగా వ్యాఖ్యానించలేమని తెలిపింది. భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతర్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సంస్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళం అధికారి నిర్వహిస్తున్నారు. అయితే, భారత్‌కు చెందిన ఈ ఎనిమిది మంది ఖతర్ అధికారులు ఆగస్టు 2022లో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించినట్లు తెలిసింది. అయితే, వీరంతా భారత్ అధికారులతో మాట్లాడేందుకు ఖతర్ అనుమతి ఇచ్చింది. దీంతో భారత విదేశాంత శాఖ అధికారులు కలవడంతోపాటు ఖతర్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. వీరి నిర్బంధాన్ని ఖతర్ ప్రభుత్వం పొడిగించింది. చివరకు ఈ కేసు కోర్టులో విచారణకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఎనిమిది మందికి తాజాగా అక్కడి న్యాయస్థానం మరణశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

# కొత్తసవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

## వైమానిక దళాలకు, కమాండర్లకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

**న్యూఢిల్లీ,అక్టోబరు 26 :**కొత్త సవాళ్లను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని



వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)కమాండర్ల కాన్ఫరెన్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.కొత్త సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఎఎఫ్) కమాండర్ల కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. భారత్ రక్షణపరంగా వాటిని అంచనా వేయాలని, ఆ మేరకు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించుకోవాలని అన్నారు. భారత వైమానిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డ్రోన్ విభాగంపై దృష్టి సారించాలని ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులకు సూచిం చారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, హమాస్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ నేపథ్యంలో వివిధ వైమానిక వేదికల వినియోగాన్ని భారత్ ఎయిర్ ఫోర్స్ కమాండర్లు విస్తృతంగా విశ్లేషిస్తున్నారని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే ప్రపంచ వ్యాప్తతంగా నెలకొన్న అనిశ్చితి, గ్లోబల్ సెక్యూరిటీ దృష్ట్యా కొత్త సవాళ్ళు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కొవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని భారత వైమానిక దళ కమాండర్లకు సూచించారు. త్రివిధ దళాలు ఉమ్మడిగా ప్రణాళికలు, కార్యకలాపాలు అమలు చేయాలన్నారు. మరోవైపు ఛీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ స్టాఫ్ చీఫ్‌ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఇతర కమాండర్లతో కలసి చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భద్రతా పరిస్థితిని రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌ఫోర్స్ డే పరేడ్ వైమానిక ప్రదర్శనను విజయవంతగా నిర్వ హించినందుకు ఐఎఎఫ్‌ను అభినందించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సిక్కిం, ఇతర వరద ప్రభావిత ప్రాంతాల్లో మానవతా సహాయం, విపత్తు సహాయ మిషన్లలో ఐఎఎఫ్ పాత్రను ప్రశంసించారు.

# చైనా శాస్త్రవేత్తల కంటికి ఎనిమిది వైరస్‌లు

చైనా, అక్టోబరు 26: ప్రపంచాన్ని 2019లో తాకిన కరోనా వైరస్ భయం అందరినీ నేటికీ వెంటాడుతూనే ఉంది. ఆ తర్వాత కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, ఓమిక్రాన్ ఇలా పలు రూపాలను మార్చుకుని జనంపై దాడిచేస్తూనే వస్తోంది. కరోనా వైరస్ తొలిసారిగా చైనా నగరమైన ఊహాన్‌లో బయట పడింది. అనంతరం నెమ్మదిగా ప్రపంచం అంతటా విస్తరించింది. కొవిడ్-19కి వ్యాక్సిన్ కనుగొన్న తర్వాత కూడా కరోనా ప్రభావం కనిపిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా చైనా దక్షిణ తీరంలోని ఉష్ణమండల ద్వీపమైన హైనాన్‌లో గతంలో ఎన్నడూ చూడని ఎనిమిది రకాల వైరస్‌లను చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఎలుకల్లో ఈ వైరస్‌లను గుర్తించారు. ఎప్పుడైనా ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు. దీంతో ఈ వైరస్‌లు మరో మహమ్మారి ముప్పుపై ఆందోళనను సూచిస్తున్నాయి. కాగా భవిష్యత్ మహమ్మారులను ఎదుర్కొనేందుకు ప్రపంచ ప్రజలను సిద్ధం చేసే దిశగా పరిశో ధకులు ఈ ఆవిష్కరణలు సాగిస్తున్నారు. శాస్త్రవేత్తలు తమ పరి శోధనల్లో భాగంగా 700 ఎలుకల నమూనాలను సేకరించారు. వీటిలో ఎనిమిది కొత్త వైరస్‌లను కనుగొన్నారు. ఇందులో ఒకటి సార్స్-కోవ్-2, కొవిడ్-19కి కారణమైన వైరస్ కుటుంబానికి చెందినదని గుర్తించారు. గబ్బిలాలపై పలు పరిశోధనలు చేసి బ్యాట్ ఉమెన్'గా పేరు తెచ్చుకున్న శాస్త్రవేత్త డాక్టర్ షి జెంగ్లీ నూతన వైరస్‌లకు సంబంధించి అందించిన వివరాలను వైరోలాజికా సినికా జర్నర్‌లో ప్రచురించారు. కాగా ఈ వైరస్‌లు మనుషులపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వైరోలాజికా సినికా అనేది చైనీస్ సొసైటీ ఫర్ మైక్రోబయాలజీ (సిఎస్‌ఎం)కి చెందిన ప్రచురణ విభాగం. చైనా ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎఫైర్స్‌కి చెందినది. శాస్త్రవేత్తలు 2019-21 లో హైనాన్‌లో ఎలుకల గొంతు నుంచి 682 నమూనాలను సేకరించారు.

# అఫ్ఘానీయులు వెళ్లిపోవాల్సిందే..! డెడ్‌లైన్ వేళ పాక్ స్పష్టీకరణ

**ఇస్లామాబాద్,అక్టోబరు 26 :**అక్రమంగా ఉంటున్న అఫ్ఘానీయులు నవంబరు 1లోపు ఏదేశం విడిచి వెళ్లాల్సిందేనని, గడువు పొడిగించే ప్రసక్తే లేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా తమ దేశంలోకి వచ్చిన అఫ్ఘానీయులు వెంటనే తమదేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనే అని ఐరాస (యుఎన్) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఇస్లామాబాద్ తన నిర్ణయంపై ముందుకెళ్తోంది. గడువు పొడిగింపు (నవంబర్1) ప్రసక్తే లేదని దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గడువు దాటిన.. ఇంకా ఇక్కడే ఉండేవారిని అరెస్టు చేసి, తరలించేందుకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. స్థానికంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. తమ ప్రాంతంలోనూ మూడు కేంద్రాలు ఉంటాయని ఖైబం 'పఖ్తుంఖ్వా ప్రావిన్ తాత్కాలిక ముఖ్యమంత్రి అజంఖాన్ చెప్పారు. దేశం విడిచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినప్పటి నుంచి దాదాపు 60వేల మందికి పైగా అఫ్ఘాన్లు స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు ఆయన చెప్పారు. అఫ్ఘాన్‌ను 2021లో తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత లక్షలాదిమంది శరణార్థులు పాకిస్తాన్‌కు శరణార్థులుగా వచ్చారు. ఐరాస నివేదిక ప్రకారం .. దాదాపు 13 లక్షల మంది అఫ్గాన్ పౌరులు శరణార్థులుగా నమోదు చేసుకున్నారు. మరో 8.8 లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో17 లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఇటీవల పేర్కొన్నారు. అక్రమంగా వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచిపోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. మరోవైపు అఫ్ఘానిస్తాన్ ప్రజలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని ఐరాస ఇప్పటికే తీవ్రంగా ఖండించింది. దాదాపు 17 లక్షలకు పైగా అఫ్ఘాన్ శరణార్థులను బలవంతంగా స్వదేశానికి తరలించే ప్రక్రియను ఆదేశం చేపట్టడాన్ని తప్పు పట్టింది. ఇది తీవ్ర మానవ హక్కువ ఉల్లంఘన అని పేర్కొంది.

# అడోబ్ సిఇఒ శంతన్ నారాయణ్‌కు ఒయు గౌరవ డాక్టరేట్

## 31న జరిగే 83వ స్నాతకోత్సవంలో ప్రదానం

### 1,325 మందికి పట్టాల పంపిణీ.. ఒయు విసి ప్రొఫెసర్ రవీందర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. ఈ నెల 31న జరిగే యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. ఈ నెల 31న మధ్యాహ్నం యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ దండేబోయిన రవీందర్ యాదవ్ తెలిపారు. స్నాతకోత్సవం వివరాలను ఆయన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి లక్ష్మినారాయణతో కలిసి గురువారం మీడియాకు వివరించారు. స్నాతకోత్సవంలో 45 మందికి 57 బంగారు పతకాలను అంజేయనున్నట్టు తెలిపారు. గోల్డ్ మెడల్స్ పొందే వారిలో ఆరుగురు పురుషులు ఉండగా.. 39 మంది మహిళలున్నారు. జులై 2021 నుంచి జులై 2022 వరకు వివిధ కోర్సులు పూర్తయిన వారికి పట్టాలను 83వ స్నాతకోత్సవం సందర్భంగా ఈ నెల 31న ప్రధానం చేయనున్నట్టు వీసీ తెలిపారు. ఆగస్టు 6 నుంచి అక్టోబర్ 10 వరకు పీహెచ్‌డీ కోర్సులు పూర్తయిన వారు కూడా స్నాతకోత్సవంలో పట్టాలు పొందడానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. 1325 మందికి పీహెచ్‌డీ పట్టాలను ప్రధానం చేయనున్నారు.

వారిలో 492 మంది మహిళలు ఉండగా.. 833 మంది పురుషులు ఉన్నారు. ఇప్పటి వరకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 48 మందికి గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా.. 83వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్న శంతన్ నారాయణ్ 49వ వ్యక్తి అని వీసీ రవీందర్ తెలిపారు. 25 సాయంత్రం వరకు 979 మంది పీహెచ్‌డీ పట్టాల కోసం యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకున్నారు.

# సక్రమ ఎన్నికల కోసం తనిఖీలు సమర్ధంగా నిర్వహించాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాలోని ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరిగేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ప్రధాన భూమిక ఉంటుందని, అందుకు తనిఖీలు సమర్ధవంతంగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టిలకు ఎంసిసి నోడల్ అధికారి, ఇవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు సిపి విక్రమ్‌సింగ్ మాన్‌లతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంబంధిత నగదు, లిక్కర్, అక్రమ తరలింపు నిరోధించడానికి తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. అంతేకాకుండా బంగారం వెండి ఇతర వస్తువులు సీజ్‌చేసి సంబంధిత సమాచారాన్ని ప్రతి రోజు రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఫ్లైఇయంగ్ స్క్వాడ్‌లు తమ మొబైల్‌లో ఈఎస్ఎంఎస్ అప్లికేషన్ ద్వారా రోజువారీగా ఎన్నికల సంబంధిత సీజ్ చేసి వివరాలను పొందుపరచాలన్నారు. ఈ సమాచారాన్ని ఎఫ్ఎస్‌టి హెడ్ ద్వారా సంబంధిత నోడల్ అధికారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులకు చేరవేయబతుందని తెలిపారు. ఈ అప్లికేసన్‌లో పట్టుబడిన నగదు సంబంధిత లోకేషన్, సంబంధిత వ్యక్తిపేర్లను నమోదు చేయాలన్నారు. ఈ అప్లికేసన్ ద్వారా బ్యాంకుల నుంచి నగదు రవాణా వాహనాలకు క్యూఆర్ కోడ్ ద్వారా సమాచారం తెలుసుకునేందుకు వినియోగించాలన్నారు.. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికలకు సంబంధం లేని నగదును, వస్తువులను వెంటనే తగు ధృవీకరణ పత్రాలను పరిశీలించిన తరువాత విడుదల చేయాలన్నారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం రూ.50వేలకు పైబడిన నగదును తీసుకుపోయే సందర్భంలో సీజ్ చేసిన మొత్తంలో పార్టీలకు సంబంధం చినదా? కాదా? నివేదికలతో పొందు పరచాలన్నారు. రూ.10లక్షలకుపైబడిన నగదును ఇన్‌కం టాక్స్ విభాగానికి సమర్పించాలన్నారు ఫ్లైయింగ్ స్క్వాడ్ మూడు షిఫ్ట్‌లలో 8గంటల పాటు పనిచేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి తొమ్మిది టీమ్స్ ఏర్పాటు చేయానల్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లో ఒక సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్, సీనియర్ పోలీసు అధికారి, వీడియో గ్రాఫర్, ఆర్మ్‌డ పోలీసు పర్సనల్ ఏఎస్ఐ ఉంటారన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ వాహనానికి జిపిఎస్‌తో ఏర్పాటు చేసినట్లు వెబ్ కెమెరా, వీడియో కెమెరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం, జిపిఆర్ఎస్‌నెట్‌వర్క్, టార్చ్ లైట్ ఉంగలన్నారు.

ప్రచారంలో భాగంగా లౌడ్ స్పీకర్‌లు రాత్రి 10గంటల నుంచి ఉదయం 8గంటలకు నిషేదం అని అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ సీజ్ చేసిన నగదుకు సంబంధించి వీడియోగ్రఫిలను పౌరులు అడిగితే రూ.300 ఛలనా కడితే ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు పవర్‌పాయంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**రూ.13,07,990 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్త నియమావళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ గురువారం రూ.13,07,990 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1,64,09,790 నగదును సీజ్ చేశామని, పోలీసు అథారిటీ ద్వారా రూ.15,76,308 సీజ్ చేయగా, ఇప్పటి వరకు రూ.39,72,07,968 నగదును సీజ్ చేశామని ఇప్పటి వరకు 350 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయన్నారు.

# డ్రామాలు ఆపి నవంబర్ 2లోగా లబ్ధిదారులకు నిధులివ్వండి

## 'ఎక్స్' వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** నీకు రైతులపై ప్రేముంటే నవంబర్ 2లోపు రైతుబంధు, నీకు వృద్దులపై శ్రద్ధవుంటే పింఛను డబ్బులు, నీకు ఉద్యోగులపై బాధ్యత వుంటే జీతం ఇవ్వ ఆడలేక మద్దెల ఓడన్నట్లు డ్రామారావు మాపై బురదజల్లుతున్నావ్. మేం ఎలక్షన్ కమీషన్ కలిసి చెప్పింది నవంబర్ 2లోగా లబ్దిదారులకు చెల్లించాలని మాత్రమే అని ఆయన ట్వీట్ చేశారు.

నీలాంటి వాడిని చూసి నిజం చెప్పులు తొడుక్కొనేలోపు అబద్దం ఊరంతా తిరిగొస్తుందని అనే సామెత పుట్టింది. డ్రామాలు ఆపి నవంబర్ 2లోగా డబ్బులు చెల్లించు లేదంటే మేం అధికారంలోకి వచ్చాక చెల్లిస్తాం

# ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా?

- తెలంగాణ ప్రజలారా.. మీ తీర్పే ఫైనల్
- బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పండి!
- బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ ధ్వజం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రజా సమస్య లపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా..? బిజెపి పార్టీకి సంస్కారం ఉంది కాబట్టి ఊరుకున్నాం, ప్రజల కోసం అన్నీ భరిస్తున్నామని, ప్రజలే మిమ్మల్ని తరిమి కొట్టేందుకు సిద్ధమయ్యారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ బిఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ సూరారం రామ్‌లీలా మైదానంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై జరిగిన దాడి విషయం తెలుసుకుని బండి సంజయ్ కుమార్ గురువారం కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్‌లోని శ్రీశైలం గౌడ్ నివాసానికి విచ్చేసి బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌ను పరామర్శించారు.

బిఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద వ్యవహరించిన తీరు, జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపి సురేష్‌రెడ్డి, బిజెపి నేతలు సెంగప్ప, రవికుమార్‌యాదవ్, ప్రవీణ్ తదితరులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయన్నారు. ప్రజలు బిజెపి అధికారం ఇవ్వా లనుకుంటున్నారని, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల నమ్మకంతో ఉన్నారన్నారు. ఎన్నికల ఫలితాల్లో కుత్బుల్లా పూర్‌లో శ్రీశైలంగౌడ్ గెలుపు ఖాయమని దాదాపు అన్నీ సర్వేలు చెబుతున్నాయని, ఓడిపోతామనే భయంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద ప్రజలంతా చూస్తున్నారనే జ్ఞానంకూడా లేకుండా భౌతిక దాడికి పాల్పడ్డాడని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ఇట్లా దాడులు చేస్తానని కుత్బుల్లాపూర్ ప్రజలకు ఓపెన్‌గా వార్నింగ్ ఇస్తున్నాడని, ప్రజలంతా ఆలోచించు కోవాలన్నారు. మిమ్మల్ని దోచుకునే టోడు, కమీషన్లు దండుకునేటోడు కావాలా ? మీ తరపున పోరాడే కూన శ్రీశైలంగౌడ్ కావాల ఆలోచించు కోవాలన్నారు. భౌతిక దాడులు జరిగే అవకాశముందని ముందే సమాచారం వచ్చిన తరువాత కూడా ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదు ? ఎమ్మెల్యే ఇంటి దగ్గర పూర్తిస్థాయి బందోబస్తు పెడతారు. మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి శ్రీశైలంగౌడ్‌కు ఎందుకు భద్రత కల్పించ లేదని ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తిపై కేసు పెట్టాల్సిందేనని, ఎన్నికల్లో పోటీ చేయ కుండా అనర్హుడిగా ప్రకటించాల్సిందేనని అందుకోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# నవంబర్ 14 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

## అపరాధ రుసుంతో డిసెంబరు 20 వరకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు తేదిలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. గురువారం నుంచి ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదివే మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వార్షిక పీరక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 26 నుంచి నవంబర్ 14 వరకు అవకాశం కల్పించారు. అపరాధ రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 26 నుంచి నవంబర్ 14 వరకు అవకాశం కల్పించారు. రూ. 100 అపరాధ రుసుంతో నవంబర్ 16 నుంచి 23 వరకు.. రూ. 500తో నవంబర్ 25 నుంచి డిసెబర్ 4 వరకు.. రూ. 1000తో డిసెంబర్ 6 నుంచి 13 వరకు .. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 15 నుంచి 20 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశమిచ్చినట్టు తెలిపారు. పరీక్ష ఫీజు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులకు రూ. 510గానూ.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులకు రూ. 510.. సైన్స్ విద్యార్థులతోపాటు.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు.

# రేపటి నుంచి టిఎస్ సెట్ పరీక్షలు

## 30 వరకు రెండు సెషన్‌లలో కొనసాగింపు

### 40,838 మంది పరీక్షలకు హాజరు

### సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు రేపటి(శనివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 40,838 మంది హాజరు కానున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులు(హాల్ టికెట్స్) ఇప్పటికే అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. మూడు రోజులపాటు పరీక్షలను రోజుకు 2 సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎన్‌సిఇఆర్‌టి కమిటీ సిఫారసులపై

# విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

## సిఫారసులను వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ, టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని భారతీయ ప్రాచీన చరిత్ర స్థానంలో పురాణాలను చేర్చాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) కమిటీ చేసిన సిఫారసులపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ చేసిన సిఫారసులు అనాగరికమని.. వాటిని నిర్ద్వందంగా తిరస్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు భారతదేశాన్ని ఆంగ్లంలో ఇండియా అని పిలుస్తున్న విషయం తెలిసిందేనని.. కానీ రాజకీయ దురుద్దేశంతో ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ సభ్యులు రాజును మించిన భక్తిని ప్రదర్శించినట్టు కనిపిస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. ఇండియా అనే పదాన్ని కనుమరుగు చేయాలనే ఈతి ఉత్సాహం అనర్ధదాయకమన్నారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత వ్యక్తుల వలన విద్యారంగం సర్వనాశనం అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పాఠ్యాంశాలను కాషాయీకరణ చేయడానికి ఆర్ఎస్ఎస్ అడుగుజాడుల్లో ఎన్‌సీఈఆర్‌టీ సాంఘిక శాస్త్రం సిలబస్ రూపొందించే కమిటీ 12వ తరగతి వరకు అన్ని సాంఘీకశాస్త్ర పాఠ్యపుస్తకాల్లో ఇండియాకు బదులు భారత్ అని పిలవాలని సూచించిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) పేర్కొంది. ఇది దేశ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైందని.. ఇప్పటికే న్యూఢిల్లీలో జరిగిన జీ20 సమ్మిట్ సమయంలో చర్చ జరిగిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు గుర్తు చేశారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో కూడా ఆర్ఎస్ఎస్ తన ఎజెండా అమలు జరిగేలా చూడటానికి ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. అందులో భాగంగానే హిందూ పరాజయాలపై ఉన్న ప్రాధాన్యతను తగ్గించాలని కమిటీ సిఫారసు చేసిందన్నారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా స్థానంలో భారత్ అని చేర్చాలనే సిఫారసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఎసి బస్సుల్లో స్నాక్స్ ధరల మోత

## ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పెంచిన టిఎస్ఆర్టీసి

### సంస్థకు నెలకు రూ.కోటిన్నర అదనపు ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో టికెట్ ధరలను సవరించింది. స్నాక్స్ పేరుతో ప్రతీ టికెట్‌పై ప్రయాణికుడిపై అదనపు భారం మోపింది. ప్రయాణించే దూరంతో ఎలాంటి సంబంధం లేకుండా టికెట్ ధరపైనే కలిపి ఈ పెంచిన ధరలను వసూలు చేస్తున్నారు. ఏసీ స్లీపర్ సర్వీసు, లహరి, గరుడ, గరుడ ప్లస్, రాజధాని బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ పెంచిన ధరలను వర్తింపజేసింది. గత ఏడాది ఏసీ బస్సు ప్రయాణికులకు వాటర్ బాటిల్ పంపిణీ పేరుతో రూ.10 చొప్పున టికెట్ ధరను పెంచింది. తాజాగా ప్రయాణికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారం క్రితం ఏసీ బస్సు ప్రయాణికులపై అదనపు భారం మోపింది. ప్రస్తుతం ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ప్రతీ రోజు 16 వేల నుంచి 18 వేల మంది ప్రయాణిస్తున్నారు. ఈ బస్సుల్లో స్నాక్స్ పేరుతో ప్యాకెట్‌లో చిరుధాన్యాలతో కూడిన 25 గ్రాముల కారప్పూస, పప్పు చెక్క, సేగుతో పాటు 20 గ్రాముల పల్లి పట్టి, మిల్లెట్ రస్క్‌తో కూడిన విడివిడి ప్యాకెట్లు ఉంటాయి. ఒక్కో టికెట్‌పై పెంచిన మేరకు టీఎస్ఆర్టీసీకి నెలకు రూ.కోటిన్నర మేరకు అదనపు ఆదాయం సమకూరనుంది. కాగా, సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి సంస్థ నుంచి ఏది సరఫరా చేసినా దానికి సంబంధించిన వివరాలను ముందుకు వెల్లడిస్తారు. గతంలో సూపర్ లగ్జరీ బస్సుల్లో అరలీటర్ వాటర్ బాటిల్‌ను అందించే నిర్ణయం తీసుకున్నప్పుడు సంస్థ అధికారులు ఈ విషయాన్ని ముందుగానే ప్రకటించారు. అయితే, తాజాగా స్నాక్స్ పంపిణీ విషయాన్ని ప్రయాణికులకు ముందస్తుగా ఏమాత్రం తెలియజేయకుండా టికెట్ ధరలోనే కలిపి వసూలు చేస్తున్నారు. దీంతో టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికుడు తప్పనిసరిగా స్నాక్స్ ధరను కూడా చెల్లించాల్సి వస్తోంది.

# ఐడిబిఐకి రూ.1,323 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ బ్యాంకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐడీబీఐ) లాభాల్లో దూసుకుపోతోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలతో ముగిసిన రెండో త్రైమాసికంలో ఐడీబీఐ నికర లాభం 60 శాతానికి ఎగబాకింది. దీంతో బ్యాంకు నికర లాభం 1,323 కోట్ల రూపాయలకు చేరుకుంది. నాన్ పెర్‌ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ)లు తగ్గడం ఇందుకు తోడ్పడిందని బ్యాంకు అధికారవర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఐడీబీఐ లాభం 828 కోట్ల రూపాయలుగా ఉంది.

# ఇసుక కొట్టుకుపోవడంతో దెబ్బతిన్న పిల్లర్

## కాపర్‌డ్యామ్ నిర్మాణం తరువాతనే పూర్తి నిర్ధారణ

### అనిల్ జైన్ నేతృత్వంలో నిపుణుల విచారణ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటుకు ఇసుక కొట్టుకుపోవడం వల్లనే సంభవించందని కేంద్రజలసంఘం ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. కాపర్ డ్యామ్ కట్టి మరింత విచారణ జరిపితే పూర్తిస్థాయిలో ఒక అభిప్రాయంకు రాలేమని కేంద్రజలసంఘం భావిస్తున్నది. డిజైన్‌లోపంలేదని ఈఎన్‌సి మురళీధర్‌రావు చెబుతున్నా కేంద్ర జలసంఘం ప్రవాహం తగ్గినాక కాపర్ డ్యామ్ నిర్మించాక అధ్యయనం చేయాలని అంటున్నది.

డిజైన్ డ్రాయింగ్స్ అని కేంద్రజలసంఘం అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఏడోబ్లాక్‌లోని పియర్స్‌పగుళ్ళు ఏర్పడి మేడిగడ్డ ఆనకట్టపై కొంతబాగం కుంగడంతో కేంద్రజలసంఘం చీఫ్ ఇంజనీర్ అనిల్ జైన్ చైర్మన్‌గా ఆరుగురు సభ్యులతో నిపుణుల విచారణ కమిటి వేశారు.

తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు ఎల్అండ్ టి అధికారులు పలుమార్లు ఈ విషయంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజిలో వేసవి కాలంలోగా మరమ్మతు పనులు చేసేలా సిడబ్ల్యుసి నివేదిక ఇచ్చే అవకాశం వుంది. కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ తెలంగాణ డ్యాం సేఫ్టీ చైర్మన్ ఎబిపాండ్యా కూడా మేడిగడ్డను సందర్శించే సూచనలు చేసే అవకాశం వుంది. పునాదుల కింద ఇసుక కొట్టుకు పోవడంతో పిల్లరు సపోర్టులు కిందికి దిగినాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోన్నది.

ఏడోబ్లాక్ నెర్రలు వచ్చిన చోట మ్యాపింగ్ చేయాలని ఇప్పటికే సిడబ్ల్యుసి అధికారులు తెలంగాణ నీటి పారుదల అధికారులకు సూచించారు. పిల్లర్‌ర్యాఫ్టలకు 300 ఎంఎం నెర్రలు వాసినాయఎని మిగితా వాటికి 150 ఎంఎం నెర్రలు వాసాయని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం 20వేల క్యూసెక్కుల వరద తగ్గితే కాపర్‌డ్యామ్ నిర్మాణం చేయడానికి సాధ్యం అవుతుంది.



# బిజెపికి ఓడిపోతామనే భయం పట్టుకొంది

## ఇండియా తొలగింపు తగదు

### మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కంద్రంలోని బిజెపికి ఓడిపోతామని భయం పట్టుకొంది అందుకే ఓట్ల రాజకీయాలని చేస్తున్నారు అని మాజీ పిసిసి అద్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో వి.హనుమంతరావు మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఎలక్షన్ కమీషన్ చూడలేదని ఎన్నికల కోడ్ పెట్టి సామాన్యులను వేదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడపడితే అక్కడ చెక్‌పోస్టులు ఎందుకు పెట్టుడు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పరిచయం వున్న పేరు ఇండియా దానిని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం భారత్‌గా మార్చుతున్నారని అన్నారు. ఇండియా పేరు మార్పు తగదని ప్రధానమంత్రికి హితవు చెప్పారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య టూర్ త్వరలో ఉంటుంది. బిసిడిక్లరేషన్ ప్రకటిస్తామని విహెచ్ తెలిపారు. మాజీ టిపిసిసి అధ్య క్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బిసిలకు టికెట్లు ఇవ్వ కుండా పుల్లలు పెడుతున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. అంబర్‌పేట్ విషయం ప్రస్తావిస్తూ తన ను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొన్నారని ఉత్తమ్‌పై అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రెండో జాబితాపూర్తిగా వుందన్నారు.

# కాంగ్రెస్ దిష్టిబొమ్మల దగ్ధం ప్రారంభం

## రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసనలు

### పార్టీ శ్రేణులతో మంత్రి కెటిఆర్ టెలీకాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబంరు 26:** కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తోన్న రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించాలన్నారు. ఈ మేరకు గురువారంనాడు పార్టీ శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, అక్కసుతో రైతుబంధు ఆపేందుకు యత్నించిందని ఆరోపించారు. ఇప్పటికే రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో రైతులకు సాయం ఆపాలని కాంగ్రెస్ యత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే రైతు విరోధి అని మరోసారి రుజువైందన్నారు. అన్నదాతల పాలిట ప్రథమ శత్రువు కాంగ్రెస్, కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను అన్నదాతలు సహించరని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక వైఖరిపైన వెంటనే ప్రతి నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రం, ప్రతి గ్రామంలో ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు తెలియజేయాలన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దగ్ధంతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల్లో ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించి కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని కెటిఆర్ సూచించారు.

కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఆపాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని కెటిఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని కేవలం అక్కసుతో ఆపేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే 11 సార్లు పంట సీజన్లకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల కోడ్ పేరు చెప్పి రైతులకు సహాయం ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నదన్నారు.ఇలా కోడ్ పేరు చెప్పి ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటికి మంచినీళ్లు... 24 గంటల కరెంట్‌ను కూడా ఆపెయ్యమంటారా? అని ప్రశ్నించారు. మరీ అన్ని సంక్షేమ పథకాల్లో కూడా కెసిఆరే కనిపిస్తడు కదా? దీంతో అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపాలంటుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే... రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని,అన్నదాతల పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కెటిఆర్ పేర్కొన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరని హెచ్చరించారు. అన్నదాతల పొట్టకొట్టే...కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలను ప్రజలు కట్ చేయడం పక్కా అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే... నమ్మి ఓటేసిన పాపానికి... కర్ణాటక రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు... కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారన్నారు.రైతుబంధు పథకానికి కూడా పాతరేసేలా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కెటిఆర్ హెచ్చరించారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రాజీనామా



**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి వి సునీతాలక్ష్మారెడ్డి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు రెండున్నరేళ్లకు పైగా కమిషన్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. దీర్ఘకాలం పాటు రాష్ట్ర మహిళా కమిషన్ ఖాళీగా ఉండటంతో హైకోర్టు ఆదేశాల మేరకు 2020 డిసెంబరు 27న తెలంగాణ సర్కార్ ఏర్పాటు చేసింది. చైర్‌పర్సన్‌గా సునీతతో పాటు, సభ్యులను నియమించింది.

కాగా ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగున్న నేపథ్యంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సునీతకు నర్సాపూర్ టికెట్ కేటాయించింది. దీంతో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి ఆమె రాజీనామా చేశారు.

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో..
# దొంగతనం కేసు..
# మందుగుండు సామాగ్రి రికవరీ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని పదో నంబరు ప్లాట్‌ఫారంలో సిద్దార్థ్ సింగ్ అనే సీఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ వద్ద చోరీ జరిగిన మందుగుండు సామాగ్రిని జీఆర్పీ,ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్టలో నివసించే సీఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ సిద్ధార్థ్ సింగ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫాం 10 వద్ద ఉండగా ఈ సంఘటన జరిగింది. అతని వద్ద ఉన్న 60 ఇన్సాస్ రౌండ్‌లు, మూడు మ్యాగజైన్‌లు వాటి పర్సు చోరీకి గురైంది. దీంతో ఈనెల 24న ఫిర్యాదు అందిన వెంటనే రైల్వేస్, రోడ్ సేఫ్టీ అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి రైల్వే ఎస్పీ సలీమా విచారణను ప్రారంభించారు. కేసును దర్యాప్తు చేయడానికి జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందితోతో కూడిన 8 బృందాలను నియమించింది. విచారణ ప్రారంభించిన అధికారులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సీసీటీవీని పరిశీలించి నిశితంగా పరిశీలించిన అనంతరం నిందితుడు ఆనందమూర్తిని గాంధీనగర్ మెట్రో స్టేషన్ ప్రాంతంలో పట్టుకున్నారు. అయితే, నిందితుని వద్ద దొంగిలించబడిన మందుగుండు సామాగ్రి లభ్యం కాకపోడంతో అతినిని విచారించగావాటిని గాంధీ మెట్రో పరిసర ప్రాంతాలలో వదిలేసినట్లు తెలిసింది. దీంతో అధికారులు గాంధీనగర్ మెట్రో సీసీటీవీ ఫుటేజిని పరిశీలించగా, ఎరుపు రంగు దుస్తులు ధరించిన వృద్ధుడు అనుమానాస్పదంగా సంచరించడం గుర్తించారు. దాని ఆధారంగా ముషీరాబాద్, భోలక్‌పూర్‌కు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి వాకింగ్‌కు వెళ్లినప్పుడు అతినికి రోడ్డు పక్కన దొరికిన మందుగుండు సామాగ్రిని తీసుకున్నట్లు గుర్తించారు. అనంతరం చోరీ సొత్తును రికవరీ చేశారు. కాగా, జీఆర్పీ టీమ్ ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీను, ఆర్పీఎఫ్ బృందం చోరీ సొత్తు రికవరికి సహకరించారు.

# ఇంగ్లండ్‌కు సెమీస్ ఆశలు సంక్లిష్టమే

## శ్రీలంక చేతిలో ఘోర పరాజయం
## 156 పరుగులకే ఆలౌట్ ..
## సునాయాసంగా ఛేదించిన లంకజట్టు

**బెంగళూరు, అక్టోబరు 26 :** భారత్ వేదికగా జరగుతున్న ఇంగ్లాండ్ పోరాటం దాదాపుగా ముగిసింది. సెమీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బట్లర్ సేన చతికిలబడింది. ఇప్పటికే పసికూన అఫ్ఘన్ చేతిలో ఓడిన ఇంగ్లీష్‌జట్టు ..ఇప్పుడు కీలకమైన మ్యాచ్‌లో శ్రీలంక చేతిలో ఘోర పరాజయం చవిచూసింది. బ్యాటింగ్‌లో కనీసం 50ఓవర్లు కూడా పూర్తిగా ఆడలేకపోయింది. దీంతో ఈస్వల్ప లక్ష్యాన్ని శ్రీలంక 25.4 ఓవర్లలో ంరెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

కుశాల్ పెరీరా (4), కువాల్ మెండిస్ (11) విఫలమైనా ..పాథుమ్ నిశాం (77: 83బంతులోన్ల 7ఫోర్లు, 2సిక్స్‌లు), సదీర్ విక్రమార్క (65: 54బంతుల్లో 7ఫోర్లు, 1సిక్స్) ఆఫ్‌సెంచరీలు చేయడంతో లంక సునాయసంగా విజయం సాధించింది.

తొలుత టాస్‌గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు లంకబౌలర్ల దాటికి 33.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. బ్యాటింగ్‌కు స్వర్గధామమైన చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంక పేసర్ల ధాటికి ఇంగ్లాండ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఒక్కరూ కూడా ఆఫ్ సెంచరీ చేయలేకపోయారు. బెన్‌స్టోక్స్ (43: 73బంతుల్లో 6ఫోర్లు )టాప్ స్కోరర్.

జానీ బెయిర్‌స్టో (30: 31 బంతుల్లో 3ఫోర్లు), డేవిడ్ మలన్ (28: 25బంతుల్లో 6ఫోర్లు )కాసేపు నిలకడగానే ఆడినా ఎక్కువ సమయం క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. కోరూట్ (3), జోస్ బట్లర్ (8), లియామ్ లివింగ్‌స్టోన్ (1) ఘోరంగా విఫలమయ్యారు. తర్వాత వచ్చిన మెయిన్ అలీ (15: 15బంతుల్లో )కూడా ఆకట్టులేకపోయాడు. క్రిస్‌వోక్స్ (0), అదిల్ రషీద్ (2), మార్క్‌వుడ్ (5), డేవిడ్ విల్లీ (14),పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో లాహిరు కుమార్ 3, ఏంజెలో మాథ్యూస్ 2, కాసున్ రజిత 2, మహీశ్ తీక్షణ ఒకవికెట్ పడగొట్టారు.

### ఇంగ్లాండ్ ఇంటికేనా?

శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఓటమితో ఇంగ్లాండ్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ..ఇప్పటివరకు ఐదుమ్యాచ్‌లు ఆడి ఒకే మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌పై నెగ్గింది. అలాగే కివీస్, అఫ్గానిస్థాన్, దక్షిణాఫ్రికా,శ్రీలంక చేతుల్లో ఓడింది. దీంతో మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే ఇంగ్లీష్ జట్టు నసెమీస్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈనాలుగు మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ విజయం సాధించడం అంత సులువు కాదు. భారత్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, పాకిస్థాన్‌లతో ఆజట్టు తలపడాల్సి ఉండటమే కారణం. ఇంగ్లాండ్ తన తర్వాతతి మ్యాచ్‌లో టీమ్ ఇండియాతో తలపడనుంది. వరుస విజయాలతో జోరు మీదున్న రోహిత్ సేనపై పైచేయి సాధించాలంటే ఇంగ్లాండ్ శక్తికి మించి కృషి చేయాల్సిందే. మరోవైపు మొదటి రెండు మ్యాచలలో ఓడిన అసీస్ ..తర్వాత మూడు మ్యాచ్‌ల్లో నెగ్గి సెమీస్ రేసులో ముందుకొచ్చింది. నెదర్లాండ్‌ను కూడా తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. సౌతాఫ్రికాను డచ్‌జట్టు ఎలా చిత్తుగా ఓడించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాకిస్థాన్ కూడా తనదైన రోజు ఎంత పెద్దజట్టునైనా ఓడించగలదు. ఈసవాళ్లను అదిగమించి ఇంగ్లాండ్ సెమీస్‌కు వస్తే అధి అద్భుతమే అవుతుంది.



## తేలీతేలని రెండో జాబితా

నాయకత్వం ఏకాభిప్రాయంకు రావాలని షరామాములుగా చెప్పి వాయిదావేస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది.. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైనప్పటికి వామపక్షాల విషయంలో పురోగతి పొందనట్లు తెలిసింది. మరోవైపఉ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క మధ్య ఐక్యత కొరవడటం కూడా ప్రతిష్ఠంభన నెలకొంటున్నట్లు తెలుస్తున్నది. ఈ ముగ్గురు నాయకులు కూడా ఎవరికి వారు తాము కోరుకున్న స్థానాలు తమకు కావాల్సిందేనని పట్టుబడుతున్నట్లు సమాచారం. ముగ్గురు నేతలు కావడంతో వారందరినీ ఏకాభిప్రాయానికి తీసుకొచ్చేందుకు అధిష్ఠానంకు ఒక పెద్ద సవాల్‌గా మారింది. మొత్తం 64 నియోజకవర్గాలల్లో 4 స్థానాలు వామపక్షాలకు పోగా మిగిలిన 60 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయినట్లు ప్రచారం లభించినా జాబితా రూపకల్పన ఒక అడగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అనే చందంగా మారింది. పాలేరు మిర్యాలగూడ సిపిఎం పట్టుపట్టడం దీనికి తోడు ఖమ్మం కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారు మొండిగా సీట్లు కోరుకొని వెనక్కి తగ్గకపోవడం అదిస్ఠానంకు నిర్ణయం తీసుకోవడం ఇబ్బందిగానే వుంది. ఖమ్మం జిల్లాలో 8 స్థానాలపై అభ్యర్థుల నిర్ణయం శుక్రవారం కూడా జరిగే అవకాశం లేదని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. దీనికి తోడు పుట్టబోయే బిడ్డకు కుల్లకుట్టినట్లు రేపు పార్టీలో చేరబోయే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఎల్‌బినగర్ మునుగోడు కోరుకుంటుండటంతో సీటు విషయం పీఠముడి వీడటంలేదు. చిక్కుల్లో మరో చిక్కుగా మారుతోన్నది.

# తెలంగాణను లిక్కర్ రాష్ట్రంగా మార్చిన సిఎం కెసిఆర్

## గజ్వేల్ నుండి సిఎం కెసిఆర్‌ను సాగనంపుతాం
## బిజెపి గజ్వేల్ అభ్యర్థి ఈటల రాజేందర్



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్

**గజ్వేల్ / గజ్వేల్ టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఫామ్ ఇస్తేనే ఎమ్మెల్యే కాలేదని, హుజూరాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచానని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గజ్వేల్‌కు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. 2014 వరకు సమైక్య పాలనలో తెలంగాణ కోసం ఎంతో పోరాడానని ప్రజలందరికీ తెలుసన్నారు. ఆర్టీసీ కార్మికులను ఆనాడు బ్రహ్మ దేవుడు సైతం కాపాడలేదన్న కెసిఆర్ నేడు తన స్వలాభం కోసం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. గజ్వేల్‌లో జరిగే బిజెపి మీటింగ్‌కు ఎవరూ పోవద్దని నియోజకవర్గంలోని గ్రామాల్లో దావత్‌లు పెట్టి మీటింగ్‌లు పెట్టారని, ఎన్ని దావత్‌లు పెట్టినా, ఎన్ని సమావేశాలు పెట్టినా ఇంత పెద్దఎత్తున నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని లిక్కర్ రాష్ట్రంగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, గ్రామాల్లో ఎవరికైనా అర్ధరాత్రి కడుపునొప్పి వస్తే టాబ్లెట్స్ దొరకవు కానీ బెల్ట్ షాపుల్లో మద్యం దొరుకుతుందన్నారు.

1992లో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని శాకారంలో మొదటిసారి ఫౌల్ట్రీఫామ్ పెట్టానని, క్షీరసాగర్, రిమ్మనగూడ, కొక్కొండలో ఫౌల్ట్రీలు ఉన్నాయని, అనేక సంవత్సరాలు ఈ ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ములుగు ఫారెస్ట్ గెస్ట్‌హౌజ్‌లో 2002లో టిఆర్ఎస్ పార్టీలో చేరానని, 20 సంవత్సరాల నుండి మీ కళ్ల ముందు పెరిగిన బిడ్డనని, గజ్వేల్ ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### బిసి ముఖ్యమంత్రియే
### బిజెపి నినాదం: రఘునందన్‌రావు

బిసి ముఖ్యమంత్రియే బిజెపి నినాదమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన బిజెపి బహిరంగ సభలో రఘునందన్‌రావు మాట్లాడుతూ ఈటల రాజేందర్‌ను గెలిపించి చారిత్రాత్మక బాధ్యత గజ్వేల్ ప్రజలపై ఉందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం గజ్వేల్‌లో ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పర్యటించిన సందర్భంగా బిజెపి నాయకులు వంటిమామిడి రాజీవ్‌రహదారి నుండి గజ్వేల్ వరకు పెదత్తున ర్యాలీ నిర్వహించి ఈటెల రాజేందర్‌కు ఘనస్వాగతం పలికారు.

# నేడు కాంగ్రెస్‌లోకి రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** బిజెపికి రాజీనామాచేసిన మాజీ ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మార్గం సుగమం అయింది. రాజ్‌గోపాల్‌రెడ్డిని గురువారం కాంగ్రెస్ అధిష్ఠానం ఢిల్లీకి రావాలని ఫోన్ చేయడంతో వెళ్ళారు. అక్కడ ఏఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిశారు. ఆయన వెంటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా వున్నారు. రేపు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆయన చేరుతారు. కొమటిరెడ్డికి మునుగోడు గజ్వేల్ నుంచచి పోటీచేయాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఆయన తరువాత రాహుల్‌గాంధీని కలుస్తారు.రాజగోపాల్ ఈ నెల 25న బిజెపి నుంచి నిష్క్రమించారు.

# 2026లో ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ సిద్ధం

## గోవాలో 37వ జాతీయ క్రీడలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 26:** 2036 ఒలింపిక్స్ క్రీడల నిర్వహణకు భారత్ సిద్ధమేనని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. గోవా వేదికగా ఏర్పాటు చేసిన 37వ జాతీయ క్రీడలను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ... భారత క్రీడారంగం ఉన్నత శిఖరాలను తాకుతోన్న ప్రస్తుత తరుణంలో 'జాతీయ క్రీడల'ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దగ్గర క్రీడా నైపుణ్యాలకు కొదవ లేదని, దేశం అనేక మంది ఛాంపియన్లను సృష్టించిందని చెప్పారు. క్రీడాకారులకు అర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకుగానూ పథకాల్లో తమ ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చినట్లు ప్రధాని మోడీ తెలిపారు.

ఈ ఏడాది క్రీడలను కేటాయించిన బడ్జెట్... తొమ్మిదేళ్ల క్రితం నాటి బడ్జెట్‌తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువని పేర్కొన్నారు. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు భారత్ గొప్ప అసక్తి కనబరుస్తోందని, ఈ విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తోందని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాక్ ఇటీవల తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. 2030లో యూత్ ఒలింపిక్స్, 2036లో ఒలింపిక్స్ అతిథ్యం ఇవ్వడానికి భారత్ సిద్ధంగా ఉందని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి హామీ ఇచ్చినట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు ఈపోటీలు జరగనున్నాయి. గోవా మొదటిసారిగా జాతీయ క్రీడలను ఆతిథ్యం ఇస్తోంది. 28 వేదికల్లో 43 క్రీడాంశాల్లో దాదాపు 10వేల మంది క్రీడాకారులు ఈ జాతీయ క్రీడల్లో భాగం కానున్నారు. జాతీయ క్రీడలను మొట్టమొదటి సారిగా 1924లో నిర్వహించారు.

# శివన్నగూడెం ప్రాజెక్ట్‌కు నీళ్లు తెస్తాం

- ప్రజలకు ఫ్లోరైడ్ బాధను పోగొట్టాం
- డబ్బు, మద్యంతో రోజుకో పార్టీ మారే వారికి బుద్ధి చెప్పండి
- మునుగోడు ప్రజాఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



గురువారం నల్లగొండ జిల్లాలో మునుగోడు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ముఖ్య మంత్రి కెసిఆర్

**మునుగోడు అక్టోబరు 26, ప్రభాతవార్త :** మునుగోడు రాజకీయ చైతన్యం ఉన్న ప్రాంతం. కమ్యూనిస్ట్ జెండాలు ఎగిరిన ప్రాంతం. మీ చైతన్యం మూగపోవద్దు, పూటకో పార్టీ మార్చే బేహర్లు మునుగోడును ఏమైనా చేస్తారు. ఎవరినైనా ముంచుతారు. వాళ్లకు నియమం, సిద్ధాంతం, నిబద్ధత లేదని నిన్న ఒక పార్టీ, మొన్న ఒక పార్టీ రేపు మరో పార్టీ అంటూ కేవలం డబ్బు, మద్యంతో ప్రజలను కొనగలుగుతామనే అహంకారంతో పార్టీ మారుతున్న ధన బేహార్ల నుండి మునుగోడును కాపాడాలని ప్రజఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమాగంగా ఓట్లు వేయొద్దని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50, 60 సంవత్సరాలు పాలించి ఇక్కడ ప్రజలు నడుములు వంగిపోయి చచ్చిపోయేదాకా చూశారు తప్ప ఫ్లోరైడ్ నివారణ చేయలేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న కూడా ఇక్కడ ఉద్యమకారులు అంశాలస్వామిని తీసుకువెళ్లి టేబుల్ మీదపడేసిన కనీసం నివారణ దొరకలే. నల్లగొండ జిల్లా పడుతున్న బాధలనుచూసి ఏమాయనే నల్లగొండ, ఏడుపే గుండె నిండా అని ఒకనాడు ఫ్లోరైడ్ బాధతో నేనేపాట రాసినన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాతే ఫ్లోరైడ్ గోస పూర్తిగా ఏ విధంగా పోయిందో ప్రజలకు తెలుసన్నారు. 24 ఏళ్ల కింద మేము ఉద్యమానికి బయలుదేరిన రోజు ఆనాడు మాతో ఎవరు లేరు. పిడికెడు మందిమే ఉన్నాము. మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆనాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమంలో నా వెంటే ఉన్నారు. ఉద్యమంలో జైలు జీవితం అనుభవించారు. మడమ తిప్పకుండా పోరాటం చేస్తున్న విషయం మీకు తెలిసిందే. ఆనాడు ఎక్కడెక్కడో ఉన్నోళ్లు యావల బూట్లు మోసినోళ్లు ఇయాల ఛాలెంజ్ చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి 10 సంవత్సరాలు అయిన సందర్భంలో ఎన్నికలు వస్తే 24 ఏళ్లనాడు పత్తాలేనోడు నాడు కరెంటు లేక ఇబ్బందులు పడ్డనాడు, పంటలు ఎండిపోయినాడు, ఎవడు పట్టించుకోలేదు. కెసిఆర్‌ను దమ్ముందా గాంధీ బొమ్మకాడికి వస్తావా నాపై పోటీ చేస్తావా అని ఛాలెంజ్‌లు చేస్తున్నారు. ఒక్కసారి ఆలోచన చేయండి తెలంగాణ ఉద్యమంలో ఎవరు మనతోనే ఉన్నారో ఎవరు మనతో లేరో మీరు కళ్లారా చూశారు. రాజకీయంలో ఎవరైతే డబ్బు, మద్యంతో పని చేసే వాళ్లు ఉంటారో వాళ్లకు బుద్ధి చెప్పకపోతే ప్రజలు ఓడిపోతారు. ఓటు మన భవిష్యత్‌ను తలరాతను మారుస్తుందన్నారు. ఎలక్షన్ల కోసం ఆదరా బాదరాగా అడ్డమైన అబద్దాలు చెప్పడం లేదని, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టిందోమీకు తెలుసనా న్నరు. మునుగోడు కరువు ప్రాంతం కాబట్టే అన్నిపనులు పూర్తి చేసి సుమారు 2లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చే బాధ్యత నాదన్నారు. అవకాశం ఉంటే మరోకసారి మునుగోడుకు వస్తానని హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రబాకర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా పనిచేశానని, ఉద్యమకాలంలో మునుగోడు నియోజకవర్గం కలియ తిరుగుతున్న రోజుల్లో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న వారినిచూసి చలించిపోయి కన్నీళ్లు పెట్టుకున్నానన్నారు. చౌటుప్పల్‌లో ఫ్లోరిన్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీళ్లు అందించి సమస్య పరిష్కరించామన్నారు. కరువు ప్రాంతమైన మునుగోడు రైతులకు సాగు నీరందించాలని రూ.2 వేల కోట్లతో ప్రాజెక్ట్‌లను ప్రారంభించామన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు పెట్టారన్నారు. 2018 ఎన్నికల్లో డబ్బు సంచితో దిగి కొంతమంది చెప్పిన మాటలు విని ఒక మోసపూరిత వ్యక్తికి ఓటువేసి మునుగోడు ప్రజలు మోసపోయారన్నారు. రెవిన్యూ డివిజన్, వందపడకల ఆస ప్త్రి, గురుకులపాఠశాల, బంజారా భవన్, సోలిపురం బ్రిడ్జి మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేశామన్నారు. కారును గెలిపియండి కారునిండా నిధులు తెస్తాం అని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారన్నారు.

మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు అభ ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి. మునుగోడు ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తాం. లక్ష 50వేల ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఆరు నెలల్లో రూ.570 కోట్ల నిధులుతెచ్చి మునుగోడు అభివృద్ధికి తోడ్పడ్డామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాడని, మళ్లీ కర్ణాటకల వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ల ఒప్పందం జరిగిందని, అందుకు బిజెపికి రాజీనామా చేసిండన్నారు. మన గడ్డమీద పుట్టిన బిడ్డగా మరోసారి అవకాశం కల్పించండి మీ రుణం తీర్చుకుంటాడని ఆన్నారు.

# తప్పుడు కేసులకు భయపడొద్దు

## అభివృద్ధిని వదిలేసిన ఎపి ప్రభుత్వం
## అరాచక సర్కార్‌పై కలిసికట్టుగా పోరాడుదాం
## కుటుంబంలో నలుగురం నాలుగు దిక్కులయ్యాం
## తిరుపతి సభలో నారా భువనేశ్వరి

**తిరుపతి, అక్టోబరు 26ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడుకి మద్దతుగా ఉద్యమాలు చేస్తే ఈ అరాచక ప్రభుత్వం తప్పుడుకేసులు పెట్టి భయ పెడుతోందని, ఎవరూ భయపడొద్దని, అందరూ చేయిచేయి కలిపి కలసికట్టుగా పోరాడుదామని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. దసరా సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ లేఖరాస్తే ఆ లేఖను ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోందని, పనిలేకుండా విచారణ పేరుతో సమయం వృధాచేస్తోందని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం లేఖను విచారణ చేయాలని పూర్తిగా సమయమంతా దానికే సరిపెడుతోందన్నారు. తప్పుడు కేసులతో 48రోజులుగా రాజమండ్రి జైల్లో పెట్టిన ప్రభుత్వం, అందరినీ వేధిస్తోందని మండిపడ్డారు. ఆలస్యమైనా నిజమే గెలుస్తుందని ఆమె మహిళలకు భరోసాకల్పించారు. జైల్లో ములాఖత్‌కు 30నిమిషాలు కేటాయిస్తే ఇందులో 25నిమిషాలు రాష్ట్ర ప్రజల గురించే మాట్లాడుతారని ఆమె ఉద్వేగపూరింతగా తెలిపారు.

చంద్రబాబు చాలా ధైర్యవంతుడని, ఆయనను ప్రజల నుండి దూరం చేయలేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు,జైల్లో పెట్టి ఇబ్బందిపెడుతుండటాన్ని నిరసిస్తూ "నిజం గెలవాలి"పేరుతో చిత్తూరుజిల్లాలో చేపట్టిన కార్యక్రమం రెండవరోజు గురువారం సాయంత్రం తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ స్థలంలో సభా



గురువారం తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి సభలో ప్రసంగిస్తున్న నారాభువనేశ్వరి

అభివృద్ధి చేయాలనే తపన పడేవారని, రోజుకు 3-4 గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు. తామంతా వారిస్తే ఆయన దీని ఫలితాలు మీరూ గమనిస్తారని అనేవారని అన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే బాధలు తట్టుకోలేక రాష్ట్రానికి రావల సిన కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి పోతున్నాయన్నారు.

యువతకు ఉపాధి ఉద్యోగాలు లేవన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ నుండే ప్రారంభమైందన్నారు. ఆయన ఆదేశాలతోనే బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నానని భువనేశ్వరి తెలిపారు.

# దీపావళికి 'గేమ్ ఛేంజర్' తొలి పాట

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ గేమ్ ఛేంజర్.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేసన్స్ బ్యానర్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. భారీబడ్జెటన నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తునానరు. సౌత్ ఇండియన్ సినిమా రేంజ్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లిన శంకర్ మేకింగ్ ఎలా ఉంటుందో తెలిసిందే.. ప్రస్తుతం సినిమా శరవేగంగా పూర్తవుతోంది.. ఈ నేపథ్యంలో దసరా సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. దీపావళి సందర్భంగా ఈచిత్రం నుంచి తొలి సాంగ్‌ను విడుదల అవుతుందని ప్రకటించారు.. తమన్ సంగీతం అందిస్తున్నారు. కియారా ఆద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.




# సందీప్ కిషన్ 'ఊరు పేరు భైరవ కోన'

ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్, టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ఫాంటసీ అండ్ అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్ ఊరు పేరు భైరవ కోన.. విడుదలకు సిద్ధమైంది.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తునానరు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన



ప్రమోషన్ కంటెంట్‌కు మంచి స్పందన వచినచంది.. ఫస్ట్ సింగిల్ నిజమే చెబుతున్న చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. తాజాగా మేకర్స్ రెండో సింగిల్ అప్‌డేట్‌తో వచ్చారు.. సెకండ్ సింగిల్ హమ్మా..హమ్మా ఈనెల 28న విడుదల కానుంది.. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. వర్ష బొల్లమ్మ, కావ్యథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.

# 'కీడా కోలా' సెకండ్ సింగిల్ రిలీజ్

తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందించిన యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడోచిత్రంగా యూనిక్ క్రైమ్ కామెడీ మూవీ కీడా కోలాతో వస్తున్నారు. హీరో రానా దగ్గుబాటి సమర్పిస్తున్న ఈచిత్రంట్రైలర్ ఇటీవల విడుదలైన సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌సింగిల్ డిపిరి డిపిరికు మంచి స్పందన వచ్చింది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ కయ్యాల చిందాట.. పాటను ఇపుడు విడుదల చేశారు.. ఈపాట చిత్రపై మరింత క్యూరియాసిటీని పెంచేసింది.. విజి సైన్మా బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు. కీడా కోలా చిత్రం నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# సూర్య 43వ చిత్రం కోసం..



సూరారై పొట్రు (ఆకాశం నీ హద్దురా) కి దర్శకత్వం వహించిన సుధా కొంగర, హీరో సూర్య 43వ చిత్రం కోసం మరోసారి కలిసి పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఆసక్తికర విషయం ఏంటంటే.. ఈచిత్రం సంగీత దర్శకుడు జివికి ఇది 100వ చిత్రం... సూరారై పొట్రు సూర్య నటనా జీవితంలో ముఖ్యస్థానాన్ని కలిగిన విశేషమైన చిత్రం.. ఈచిత్రాన్ని రూపొందించిన అసాధారణమైన కోర్ టీం జాతీయ అవార్డులను గెలుచు కుంది.. సూర్య 43వ చిత్రం చేయటానికి ఆ టీం మళ్లీ కలిసి రావటం అతని అభిమానులను థ్రిల్ చేయటం ఖాయం అని అంటున్నారు.. ఈచిత్రంలో స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. సూర్య, దుల్కర్ ఇద్దరూ అద్భుతమైన పెర్ఫామెర్స్. ఈ ఇద్దరినీ తెరపైచూడటం అభిమానులు, ప్రేక్షకులకు ఫీస్ట్‌లా ఉండబోతోంది.. నజ్రియా ఫహద్, విజయ్ వర్మ కూడ స్టార్ కాస్ట్‌లో భాగం కానున్నారు.. సూర్య సొంత నిర్మాణ సంస్థ , 2డి ఎంటర్‌టైన్‌మెంట్‌పై జ్యోతిక, సూర్య, రాజశేఖర్ కర్పూర సుందరపాండియన్ పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు.

# సరికొత్త ప్రయోగాత్మక చిత్రంగా 'ప్లాట్'



వికాస్ ముప్పాల, గాయత్రి గుప్తా ,సాజ్వి పసల , సంతోష్ నందివాడ, కిశోర్ ప్రధాన పాత్రల్లో బిబిటి ఫిల్మ్స్ బ్యానర్‌పై భాను భవ తారక దర్శకత్వంలో కార్తీక్ సేపురు భాను భవ తారక, తరుణ్ విఘ్నేశ్వర్ నిర్మిస్తున్న చిత్రం ప్లాట్.. దర్శకుడు వేణు ఉడుగుల ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్లాట్ టీం ఏడాది క్రితం తన వద్దకు వచ్చిందని, పోస్టర్‌ను రిలీజ్ చేశానని తెలిపారు.. ఎంతోకొత్తగా వైవిధ్యంగా ప్రయత్నించారని అన్నా రు. ఇదొక ప్రయోగాత్మక చిత్రమని, క్యారెక్టర్లు, కాస్ట్యూమ్స్, మాటలు, శబ్దాలు ఎంతో సహజంగా ఉంటాయన్నారు. ట్రైలర్‌నుచూస్తే కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా ఉందన్నారు. భాను గురించి భవిష్యత్తులో అందరూ మాట్లాడతారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు హర్ష, డైరెక్టర్ ఉదయ్, దర్శక, నిర్మాత భాను భవతారక, నిర్మాత తరుణ్ విఘ్నేశ్వర్, సంగీత దర్శకుడు కార్తీక్, వికాస్ ముప్పల, గాయత్రీ గుప్తా, రమణ్ తదితరులు మాట్లాడారు.




# రామ్ పోతినేనిచే 'దీపావళి' ట్రైలర్

ప్రముఖ నిర్మాత, శ్రీ స్రవంతి మూవీస్ అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన చిత్రం దీపావళి.. కృష్ణ చైతన్య చిత్ర సమర్పకులు.. ఆర్‌ఏ వెంకట్ దర్శకత్వం వహించారు.. పూరాము, కాళీ వెంకట్ ప్రధాన పాత్రల్లో నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ సినిమా కిడకు తెలుగు అనువాదం ..ఈ దీపావళి... ఈసినిమా పలు జాతీయ, అంతర్జాతీయల చలనచిత్రోతనసవాల్లో ప్రశంసలు అందుకుంది.. నవంబర్ 11న తెలుగు, తమిళ, భాషల్లో విడుదల చేస్తున్నారు.. తాజాగా ఉస్తాద్ రామ్ పోతినేని ట్విట్టర్ ద్వారా ట్రైలర్‌ను విడుదల చేశారు. పల్లెటూరి నేపథ్యంలో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. పల్లెలో పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను



సహజంగా ఆవిష్కరించారు. తాత, మనవడు, మేక మధ్య బంధాన్ని బలంగా చూపించారు. దీపావళి పండక్కి కొత్త డ్రెస్ కొని ఇవ్వమని మనవడు అడగటంతో మేకను అమ్మడానికి తాతయ్య సిద్ధపడతాడు.. మొక్కుబడి మేక కావటంతో ఊరి జనాలుదాన్ని కొనటానికి ముందుకు రారు. అయితే కొత్త మటన్ స్టాల్ పెట్టుకోవాలని వీరబాబు ఆ మేకను కొనటానికి రెడీ అవుతాడు.. ఆ తర్వాత మేకను మరొకరు దొంగతనం చేస్తారు. తర్వాత ఏమైందనేది వెండితెరపైచూడాలని మేకర్స్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, తెలుగు, తమిళ భాషల్లో నవంబర్ 11న విడుదల చేస్తున్నామని తెలిపారు. నేటివిటీకి పెద్దపీట వేస్తూ తీసిన చిత్రమన్నారు.ప్రతిఫ్రేమ్‌లోసహజత్వం ఉంటుందన్నారు. పూ రాము,కాళీ వెంకట్, దీపన్, పాండియమ్మ, విజయ, కమలి తదితరులు నటిస్తున్నారు.

# వచ్చే నెల్లో 'కాలింగ్ సహస్ర'



బుల్లితెర స్టార్ నటుడు సుడిగాలి సుధీర్ ఇపుడు సిల్వర్‌స్క్రీన్‌పై కూడ ఆడియెన్స్‌ను మెప్పిస్తు న్నారు. గాలోడు చిత్రంతో బ్లాక్‌బస్టర్ సాధించిన సుధీర్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర' షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కి రాలా దర్శక త్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. పోస్ట్‌ప్రొ డక్షన్ పనులు పూర్తిచేసుకుంది.. చిత్ర నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడారు.. నిర్మాతలుగా ఈచిత్రం మా తొలి అడుగు అన్నారు. మాకు ఇదొక స్వీట్ మెమొరీ అన్నారు. అంద రూ సపోర్ట్‌తో పూర్తిచేయటం జరిగిందని, అవుట్‌పుట్ బాగా వచ్చింద న్నారు. ఇందులో సరికొత్త సుధీర్‌ను చూస్తారని తెలిపారు. అంతేకాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మాసీగా ఉంటుం దన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు సినిమా రాబో తోందని తెలిపారు .

# 'మహర్ యోధ్ 1818' ప్రారంభం

తెలుగు సినిమాల్లో ప్రేక్షకులు ఎపుడూ వైవిధ్యం కోరుకుంటారు. ఈ క్రమంలోనే సినిమాపై ఉన్న ఇష్టంతో సరికొత్త అనుభూతిని ఇచ్చేలా ఔత్సాహికులైన దర్శక, నిర్మాతలు శ్రీకారంచుట్టారు.. డిఎస్‌ఆర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై చార్మింగ్ హీరో రజత్ రాఘవ్, ముంబై అందాల భామ ఐశ్వర్య రాజ్ బకుని హీరోయిన్‌గా రాజు గుడిగుంట్ల దర్శకత్వంలో సువర్ణరాజు దాసరి నిర్మిస్తున్న చిత్రం మహర్ యోధ్ 1818.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు భద్రకాళీ పీఠం పీఠాదీశ్వరి శ్రీశ్రీశ్రీ డాక్టర్ సింధు మాతాజీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సారధి స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఎపి ఎస్సీ సెల్ కమీషనర్ విక్టర్ ప్రసాద్ హీరో, హీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. అగ్ర దర్శకుడు నక్కిన త్రినాధరావు గౌరవ దర్శకత్వం వహించారు.



# పంజా వైష్ణవ్, శ్రీలీల 'ఆదికేశవ' సాంగ్

మాస్ ప్రేక్షకలకు, అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇవ్వటానికి ప్రముఖ నటీనటుల పేర్లను పాటల సాహిత్యంలో ఉపయోగించటం చూస్తుంటాం... ఇపుడు ఆదికేశవ యూనిట్ కూడ అదే ట్రెడ్‌న ఫాలో అవుతోంది.. మాస్ మెచ్చే లీలమ్మో, అంటూ.. సాగే మూడో పాటను విడుదల చేసింది.. లీలమ్మో.. పాట విడుదల వేడుక హైదరాబాద్‌లోని పార్క్‌హయత్‌లో జరిగింది.. అభిమానులు, మీడియా సమక్షంలో విడుదల చేశారు. హీరో పంజా వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ప్రతిరోజు సెట్ కళకళలాడుతూ ఉండేదని, శ్రీలీల, సుదర్శన్‌గారు సెట్‌కి వస్తే ఇంకా ఎక్కువ కళకళలాడేదని



అన్నారు. షూటింగ్ అంతా సరదాగా జరిగిందన్నారు.. శ్రీలీల మాట్లాడుతూ, నవంబర్ 19న శివుడు పేరుతో మా ఆదికేశవ వస్తుందన్నారు. లీలమ్మో నాకు ఎంతో ఇష్టమైన పాట అన్నారు. పైగా నాపేరుతో ఉన్న మొదటి పాట అందుకే ఇది నాకు మరింత ప్రత్యేకమైన సాంగ్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. శ్రీకాంత్ ఎస్.రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ . సాయిసౌజన్య భారీస్థాయిలో ఆదికేశవ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# కొవ్వూరు గోదావరి ఒడ్డున ప్రారంభమైన 'పవర్‌స్టార్'

నూతన నటుడు కళ్యాణ్ రాజా కరుటూరి హీరోగా నటిస్తూ, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న పవర్‌స్టార్ ఫ్యాన్స్ మూవీ ముహూర్తపు షాట్ విజయదశమి పర్వదినాన స్టార్ట్ చేశారు. కొవ్వూరు బ్రాహ్మణరేవు శివాలయంలో నటుడు భానుచందర్, మాజీ ఎమ్మెల్యే టివి రామారావు క్లాప్ ఇచ్చి. కెమెరా స్విచ్చాన్ చేశారు.. శ్రీ వారాహి సినీ ప్రొడక్షన్స్ పతాకంపై వి.షర్మిలా నాయుడు నిర్మిస్తున్నారు. మైధిలి మిత్ర నూతన పరిచయంతో హీరోయిన్‌గా



నటిస్తోంది.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో సీనియర్ నటుడు భానుచందర్ మాట్లాడుతూ, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అంటేనే మంచి క్రేజ్ అని, ఆయన పెటల్టిన పార్టీకి సపోర్టుగా తీస్తున్న ఈసినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర హీరో, దర్శకుడు కళ్యాణ్ రాజా కరుటూరి మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం కథను రాసుకున్నానని, అప్పటి నుంచి చేస్తున్న ప్రయత్నం ఇపుడు ఫలించిందనానరు. కార్యక్రమంలో నిర్మాత షర్మిలానాయుడు మాట్లా డుతూ, నవంబర్ 15 నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందని, జనవరిలో రిలీజ్ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాసరావు, హీరోయిన్ మైధిలి మిత్ర, దొరబాబు, హైపర్ ఆది, ఎంపిపిఎన్ చంద్ర, పీలా పొట్టి మూర్తి, ధర్మతేజ తదితరులు మాట్లాడారు.

# 'తలకోన' ట్రైలర్ లాంచ్

అక్షర క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా, అప్సరాణి ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం తలకోన... నవంబర్ రెండో వారంలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, నటుడు శివాజీరాజా, ప్రముఖ నిర్మాత రామారావు పాటలు, ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్‌గోపాల్‌వర్మ



మాట్లాడుతూ, నాకు అందమంటే మహా ఇష్టమని, అడవి కూడ చాలా అందంగా ఉంటుందన్నారు.. మరి అందమైన అడవిలో అందమైన అప్సరరాణి డ్యాన్సులు చేస్తూ ఫైట్స్ చేస్తుంటే చూడటానికి చాలా అద్భుతంగా ఉందన్నారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయని తెలిపారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శివాజీరాజా, అజయ్‌ఘోష్, నిర్మాత దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల), దర్శకుడు నగేష్ నారదాసి, హీరోయిన్ అప్సరరాణి తదితరులు మాట్లాడారు.

# తిన్న వెంటనే ఇలా చేస్తున్నారా?..



భోజనం చేసిన వెంటనే ఓ కప్పు కాఫీ/టీ తాగడం.. నిద్ర పోవడం.. ఇలాంటి అలవాట్లు ఎంతోమందికి ఉంటాయి. మీరూ అంతేనా? అయితే ఈ అలవాట్లను ఎంత త్వరగా మానుకుంటే ఆరోగ్యానికి అంత మంచిదంటున్నారు నిపుణులు. తెలిసో, తెలియకో చాలామంది చేసే ఈ పొరపాట్ల కారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, తద్వారా కొంతమందిలో లేనిపోని అనారోగ్యాలకు ఇది దారి తీస్తుందని అంటున్నారు. మరైతే భోజనం చేసిన వెంటనే చేయకూడని ఆ పనులేంటో మనమూ తెలుసుకుందాం...

**స్నానం చేస్తున్నారా ?**
తిన్న వెంటనే స్నానం చేయడం కొంతమందికి అలవాటు. అలాంటి వారు ఈ అలవాటును మానుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి, పొట్టకు సరైన మొత్తంలో రక్తప్రసరణ అవసరం. అయితే స్నానం వల్ల ఆ రక్తం చర్మం వైపు ప్రసరించి శరీర ఉష్ణోగ్రతను అదుపు



చేస్తుంది. ఫలితంగా ఆహారం జీర్ణం కావడానికి మరింత ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. అందుకే భోంచేశాక 30 లేదా 40 నిమిషాల తర్వాతే షవర్ చేయమంటున్నారు.

**గంట తర్వాతే ఇవి !** భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ/కాఫీ తాగే అలవాటుంటుంది. అయితే దీనివల్ల మనం తీసుకున్న ఆహారంలోని పోషకాలు, ఐరన్.. వంటివి గ్రహించే శక్తి శరీరానికి క్రమంగా తగ్గుతుందని చెబుతోంది ఓ అధ్యయనం. ఇందుకు వీటిలోని ఫినోలిక్ సమ్మేళనాలే కారణమట! కాబట్టి తిన్న వెంటనే కాకుండా గంటయ్యాక అదీ తక్కువ మోతాదులో తాగితే ఎలాంటి సమస్యా ఉండదట!

ఇక తిన్న వెంటనే గడగడా నీళ్లు తాగేసే వారే లేకపోలేదు. ఇలా చేస్తే తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి పొట్టలో ఉత్పత్తయ్యే ఎంజైమ్స్, జీర్ణ రసాలు.. తక్కువగా విడుదలవుతాయట! ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కాబట్టి భోజనం చేసిన వెంటనే కాకుండా గంటయ్యాక ఓ గ్లాసు నీళ్లు తాగమంటున్నారు నిపుణులు.

**పండ్లు అప్పుడైతే మరీ మంచిదట !...** తిన్న వెంటనే ఏదో ఒక పండు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది అని నిపుణులు చెబుతుంటారు. ఇది నిజమే అయినా భోంచేశాక తీసుకునే కంటే అల్పాహార సమయంలో/పరగడుపున తీసుకున్నట్లయితే వాటిలోని పోషకాలను శరీరం మరింత సమర్థంగా గ్రహిస్తుందని చెబుతున్నారు. మరికొంత మంది నిపుణులు. ఒకవేళ భోజనం తర్వాత తీసుకుంటే ఇతర పదార్థాలతో అది



కలిసిపోయి వాటిలోని సంపూర్ణ పోషకాలు శరీరానికి అందవన్నది వారి అభిప్రాయం! కాబట్టి పండు తినాలనుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌గా, మిడ్‌మీల్‌గా (అల్పాహారం, లంచ్‌కి మధ్యలో), అదీ కాదంటే సాయంత్రం స్నాక్‌గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఒక్కొక్కరి ఆరోగ్య స్థితి, శరీర తత్వం ఒక్కోలా ఉంటుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ అందరిలో తలెత్తాలని లేదు. అందుకే ఈ అలవాట్ల కారణంగా మీ ఆరోగ్యంలో ఏదైనా అసౌకర్యం కలిగినట్లనిపిస్తే వెంటనే వాటిని ఆపేసి.. డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదన్నది నిపుణుల అభిప్రాయం. ❑

# ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో..

పారిశుద్ధ కార్మికుల తరపున పోరాడి.. న్యాయవాదిగా తనేంటో నిరూపించుకున్నారు ఇషాసింగ్. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్షలో ఆల్ ఇండియాలో ఆరో ర్యాంకు సాధించిన ఘనత సిమ్రన్‌ది. కృత్రిమమేథ, మెషిన్‌లెర్నింగ్‌లో తనేంటో నిరూపించుకున్న అమ్మాయి అనుష్త. ఐపిఎస్ అయితే ప్రజలకు మరింత సేవ చేయొచ్చన్న లక్ష్యంతో పోలీస్ వృత్తిలో అడుగుపెట్టి తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నారు వీరంతా మరి గూర్చి మనం తెలుసుకుందాం...

**కమాండ్ పరేడ్‌కు సారథ్యం.. అనుష్తా కాలియా....** నా విద్యా



భ్యాసమంతా ఢిల్లీలోనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బిటెక్ పూర్తి చేశా. తర్వాత డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగంలో చేరి మెషిన్‌లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పనిచేశా. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోసం సైకాలజీని ఎంచుకొన్నా. అయితే సామాజిక సేవపై ఇష్టంతో పిజి చదువుతూనే, సివిల్స్‌పై దృష్టి సారించా. తొలి ప్రయత్నంలోనే 143వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యా. అకాడమీలో ఇండోర్, ఔట్‌డోర్ శిఓణలో చాలా కష్టపడ్డా. శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లను అధిగమించా. గ్రేహౌండ్స్ శిక్షణలో.. నెలరోజుల జంగిల్ వార్‌ఫేర్ శిక్షణలో భాగంగా అడవిలోనే ఉన్నాం. శిక్షణ మొత్తంలో అది నాకు చాలా క్లిష్టమైన సమయం. శిక్షణలో రోజువారీ షెడ్యూల్ తీరిక లేకుండా ఉండేది. సాయంత్రం కొంత సమయం లభించేది. ఆ సమయాన్నీ వదలకుండా కష్టపడ్డా. ఆ కష్టం ఎక్కడికీ పోలేదు. మొత్తం శిక్షణలో బెస్ట్ ఔట్‌డోర్ ప్రొబెషనర్‌గా ఎంపికయ్యా. ప్రతిష్టాత్మకమైన 'ది ఐపిఎస్ ఆఫీసర్స్ స్వార్డ్ ఆఫ్ ఆనర్ దక్కించుకున్నా. దీక్షాంత్ పరేడ్‌కు కమాండర్‌గా వ్యవహరించబోతున్నా. ఇకపై ఎజిఎంయూటీ కేడర్‌లో పనిచేస్తు. పోలీస్ వృత్తి పట్ల మహిళల్లో చాలా అపోహలున్నాయి. కానీ మహిళల సమస్యలు తోటి మహిళలకే అర్థమవుతాయి. అందుకే అమ్మాయిలకు ఈ రంగంపై దృష్టి పెట్టాలని సలహానిస్తుంటా.

**న్యాయవాదిగా.. ఐపిఎస్‌గా.... - ఈషాసింగ్....**
మాది ఉత్తర్‌ప్రదేశ్ అయినా నాన్న వైపి సింగ్ మహారాష్ట్ర కేడర్ ఐపిఎస్ కావడంతో అక్కడే స్థిరపడ్డాం. నా చదువంతా ముంబయిలోనే సాగింది. అక్కడే నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తిచేసి బాంబే హైకోర్టులో న్యాయవాదగా ప్రాక్టీస్ చేశాను. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలంటూ వాళ్ల తరపున వాదించి కేసు గెలవడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. కానీ నాన్న ప్రభావం నాపై ఎక్కువ. అందుకే న్యాయవాదిగా కన్నా ఐపిఎస్‌గా ప్రజలకు ఎక్కువ సేవ చేయగలనని అనిపించింది. నా దృష్టిలో ప్రజలకు సేవ చేసే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వమే. ప్రజలకు ఏదైనా అవసరమైతే ప్రభుత్వం దగ్గరికే వస్తారు. నేరరహిత అంశమైనా సరే పోలీసులనే ఎక్కువగా ఆశ్రయిస్తారు కాబట్టి పోలీస్‌శాఖలో చేరాలనుకున్నా. న్యాయవాద నేపథ్యముండటం నా సివిల్స్ సన్నద్ధతకు కలిసి వచ్చింది. తొలి





ప్రయత్నంలోనే ఐపిఎస్ సాధించా. విధి నిర్వహణలో క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌ను సమర్థంగా అమలు చేయడంపైనే దృష్టి సారిస్తా. ప్రస్తుతం సంప్రదాయ పద్ధతిలో చేసే నేరాలు తగ్గిపోయాయి. సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయి. కానీ దర్యాప్తులో ఆ కేసుల పెండెన్సీ 95 శాతం వరకుంది. దాన్ని తగ్గించడమే నా ముందున్న లక్ష్యం.

**ఆర్మీ నుంచి ఐపిఎస్‌కు..... - సిమ్రన్ భరద్వాజ్**
మా స్వస్థలం హరియాణా. నాన్న ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా నా చదువంతా వివిధ ప్రాంతాల్లో సాగింది. ఇంటర్ జమ్మూకశ్మీర్‌లో చదివిన నేను ఢిల్లీలోని కమలానెహ్రూ కళాశాలలో జర్నలిజం చేశా. అక్కడ ఉండగానే సివిల్స్‌పై దృష్టి సారించా. ప్రజలకు సేవ చేసేందుకు అదే మంచి మార్గమనిపించింది. 2021లో తొలుత కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్(సిడిఎస్) పరీక్షకు హాజరయ్యా అఖిల భారత స్థాయిలో 6వ ర్యాంకు సాధించా. అలాగని సివిల్స్‌ని వదిలేయలేదు. పట్టుదలగా చదివేదాన్ని. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో యూపిఎస్సీ టాపర్ల వీడియోలను చూస్తూ, ప్రణాళికను రూపొందించుకున్నా. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించా. 2021లో వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 172వ ర్యాంకుతో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. గుజరాత్ కేడర్ ఐపిఎస్‌గా అక్కడి పోలీసింగ్‌లో సమర్థురాలిగా పేరు తెచ్చుకోవాలనేదే నా ఉద్దేశం. అంతర్గత భద్రత అంశాలైన నక్సలిజం, తీరప్రాంత రక్షణపై దృష్టి సారిస్తా. ❑

# జుట్టు సన్నగా ఉందా ?



మన శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలే సమస్య ఎక్కువవుతుంది. కాబట్టి మీరు తీసుకునే ఆహారంలో ఐరన్ ఎక్కువగా లభించే తోటకూర, బీట్‌రూట్, క్యారట్, బెల్లం.. వంటివి భాగం చేసుకోండి. అలాగే మీరు తరచూ పెట్టుకునే హెన్నాలో గుడ్డులోని తెల్లసొనని జత చేయండి. ఒకవేళ మీరు గుడ్డు వాసన వచ్చినా పర్లేదనుకుంటే పూర్తి గుడ్డుని (తెల్లసొన+పచ్చసొన) కూడా కలుపుకోవచ్చు. గుడ్డులో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇలా గుడ్డుని హెన్నాలో భాగం చేసుకోవడం వల్ల జట్టుకు ప్రొటీన్లు అందుతాయి. తద్వారా కురులు దృఢంగా మా తాయి. కొంతమంది మార్కెట్‌లోని దొరికే హెన్నా ఉత్పత్తుల్ని వాడడానికి సంశయిస్తుంటారు. అలాంటి వారు ఇంటి దగ్గరే హెన్నాని తయారుచేసుకోవచ్చు. అదెలాగో అంటే హెన్నాకోసం ముందుగా.. గోరింటాకు పొడి, మెంతి పొడి, మందార పూరేకల పొడి.. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని ఒక డబ్బాలో భద్రపరచుకోండి.

మీరు హెన్నా పెట్టుకోవాలనుకున్న ముందు రోజు రాత్రి ఒక కప్పు పొడిని ఇనుప పాత్రలోకి తీసుకోండి. దానిలో సరిపడినన్ని నీళ్లు పోసి పేస్ట్‌లా కలుపుకోండి. మరునాడు ఉదయం హెన్నా పెట్టుకునే అరగంట ముందు.. ఒక కప్పు పెరుగు, ఒక గుడ్డుని ఈ మిశ్రమానికి జత చేయండి. ఆపై దీన్ని జుట్టుకి పట్టించి అరగంట పాటు అలాగే ఉంచిన తరువాత చన్నీళ్లతో తలస్నానం చేయండి. మరుసటి రోజు షాంపూతో రుద్దుకుంటే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే కొద్దిరోజుల్లోనే చక్కటి ఫలితాన్ని పొందుతారు. దీంతోపాటు మీకు సమయం ఉంటే ఒక కప్పు కొబ్బరినూనె, అరకప్పు ఆలివ్ ఆయిల్, అరకప్పు ఆముదం నూనెని కలుపుకొని పెట్టుకోండి. ఈ నూనెను వారానికి రెండు నుంచి మూడు సార్లు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల దాకా పట్టిస్తే జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగే అవకాశం ఉంటుంది. ❑

# మెరిసే మేనికి పచ్చ కర్పూరం..

ప్రసాదాలు, మిఠాయిల్లో కాస్త పచ్చకర్పూరం వేస్తే వచ్చే సువాసనే వేరు. ఆరోగ్యాన్నీ అందించే దీన్ని అందం పరిరక్షణ లోనూ వాడతారని తెలుసా?



- ముఖంపై మచ్చలు, మొటిమలుంటే.. చెంచా నిమ్మ రసంలో కాస్త పచ్చ కర్పూరం కలిపి సమస్య ఉన్నచోట రాయండి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరినూనెలో ఈ పొడిని కలిపి, మాడుకు మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి, జుట్టు రాలే సమస్యా దూరమవుతుంది. చిటికెడు పచ్చర్పూరం పొడి కలిపిన నీటితో తరచూ స్నానం చేస్తే.. చర్మ సమస్యలు దూరమవుతాయి.
- గోళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకినా పచ్చకర్పూరంతో చెక్ పెట్టొచ్చు. కొబ్బరినూనెను గోరువెచ్చగా వేడి చేసి దానికి కాస్త పచ్చ కర్పూరం పొడి కలపాలి. ఆ నూనెలో గోళ్లను మునిగేలా ఉంచి, తర్వాత కడిగేస్తే సరి. ఇలా తరచూ చేస్తే ఇన్‌ఫెక్షన్లు దూరమవుతాయి.
- చర్మంపై అలర్జీలు వచ్చినా, వాటి వల్ల కలిగే దురద నుంచి ఉపశమనం కావాలన్నా కొబ్బరి నూనెలో పచ్చ కర్పూరం కలిపి రాయొచ్చు. త్వరిత ఉపశమనం కలుగుతుంది. మచ్చల్లాంటివీ ఉండవు. ❑

## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకండుడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం.



మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు. కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# సెల్ రోటి



**కావలసినవి :** బియ్యం : 2 కప్పులు, పంచదార : 3 టేబుల్ స్పూన్లు, నెయ్యి : 3 టేబుల్ స్పూన్లు, పాలు : అరకప్పు, బియ్యప్పిండి : టేబుల్‌స్పూను (అవసరమైతేనే), నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :** బియ్యం 8 గంటల పాటు నాన బెట్టాలి. నీళ్ల వంపేసి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. అందులోని పంచదార, నెయ్యి, పాలు కూడా పోసి మరోసారి పేస్టులా మెత్తగా అయ్యేవరకూ రుబ్బాలి. పిండి మరీ జారుగా కాకుండా కాస్త గట్టిగానే ఉండాలి. రుబ్బిన తరవాత ఇంకా పలుచగా అనిపిస్తే బియ్యప్పిండి వేసి కలపాలి. 2. ఇప్పుడు పిండిని ప్లాస్టిక్ కవర్‌లో వేసి దానికి రంధ్రం పెట్టి కాస్త పెద్ద సైజు చెగోడీ మాదిరిగా గుండ్రంగా చుట్టినట్లుగా కాగిన నూనెలో వేసి బంగారువర్ణంలోకి మారే వరకూ వేయించి తీయాలి. ❑

# సరైన సమాధానంతోనే..

కొందరు అమ్మాయిలు వెళ్లిన ఇంటర్వ్యూలో పాత కొలువు నుంచి బయటకెందుకు రావాలని అనుకుంటున్నావని అడిగితే, సరైన సమాధానం ఇవ్వలేకపోతారు. ఇది వాళ్ల అర్హతలను తారుమారు చేస్తుంది. దాంతో కొత్త కొలువును దక్కించుకోలేకపోయితారు. అందుకు ఇలాంటి ప్రశ్నలు ఎలా ఎదుర్కోవాలో నిపుణులు చెబుతున్నారు.



కొత్త చోటకు ఇంటర్వ్యూ కెళ్లినప్పుడు పాత కొలువును వదిలి రావడానికి కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ సరైన సమాధానం చెప్పడం అత్యంత ముఖ్యం లేదంటే ఆశించింది దక్కదు. అందుకే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధం కావాలి. పాత సంస్థ గురించి తక్కువగా మాట్లాడకూడదు. అలాగే అక్కడి బాధ్యతల్లో అసంతృప్తి కలిగిన కారణమే. ఈ కొత్త కొలువుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడమూ సరికాదు. ఆచితూచి చెప్పే సమాధానాలే కొత్తచోట అర్హత సాధించేలా చేస్తాయి.

**ఇలా చెప్పొచ్చు.** గత సంస్థ నుంచి బయటకు రావడానికి కారణాన్ని పలు రకాలుగా చెప్పొచ్చు. పాత సంస్థలో చాలా ఏళ్లగా చేస్తుండటంతో ఎదుగుదల కనిపించడం లేదనొచ్చు. ఆ అనుభవంతో వేరేచోట స్థానాన్ని దక్కించుకొని కొత్త లక్ష్యాలతో ముందు కెళ్లొచ్చని భావిస్తున్నట్లు చెప్పడం బాగుంటుంది. మీ రంగంలో ఆధునిక సాంకేతికతను తెలుసుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పినా ఫర్వాలేదు. పెరగనున్న ఆదాయంతో ఆర్థికంగానూ ఎదుగుదల ఉంటుందనే ఆలోచనే ఈ అడుగువేసేందుకు కారణమైందనాలి. చదువు పూర్తయ్యాక, తెలిసిన వాళ్ల చెప్పడంతో చేరానని, అయితే అనుకున్న కెరియర్‌కు సంబంధించిన అవకాశాలు ఇక్కడ ఉండటంతో ఇంటర్వ్యూకి వచ్చానని చెప్పాలి. కలలు కన్న లక్ష్యాన్ని సాధించాలంటే ఈ తరహా సంస్థలో అవకాశాలుంటాయన తెలిసిందనాలి. నా నైపుణ్యాలన్నింటినీ వినియోగించే అవకాశం ఉందని పాత ఉద్యోగంలోకన్నా, సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాలనే అభి.ప్రాయమే ఈ కొత్త ప్రయత్నమని చెబితే చాలు. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.